సాక్షి 24|7
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 20-8-2017

షి'కారు'పై పెరుగుతున్న క్రేజు

కా జో రు వీకెండ్

7 8 9 10 ......పేజీల్లో



గంటలకొద్దీ నిరీక్షణ.. ఎప్పుడొస్తుందా అనే ఆత్రుత.. అభిమాన తారను చూడగానే పట్టలేనంత ఆనందం. ఖమ్మంలోని స్టేషన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన 128వ లాట్ మొబైల్ స్టోర్స్‌ను ప్రారంభించేందుకు ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే శనివారం రావడంతో అభిమానులు కేరింతలు కొట్టారు. ఆమె పలకరింపుతో పులకించిపోయారు.

డీజే.. పూజ

16లో

చర్ల: తాలిపేరు ప్రాజెక్ట్ 11 గేట్లు ఎత్తడంతో దిగువకు విడుదలవుతున్న వరద నీరు



# గంగమ్మ పరవళ్లు

- మూడు రోజులుగా ఎడతెరపిలేని వాన
- జలాశయాల్లోకి భారీగా చేరుతున్న వరదనీరు
- కిన్నెరసాని, తాలిపేరు, పెదవాగు ప్రాజెక్ట్‌ల నుంచి దిగువకు నీటి విడుదల
- వాగులూ వంకలు పొంగడంతో నిలిచిన రాకపోకలు

**ఎడతెరపిలేని వర్షాలకు వాగులు ఉప్పొంగాయి. గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గుండాల మండలంలో 30 ఊళ్లు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. అక్కడక్కడ పంటచేలు నీట మునిగాయి. పెదవాగు, కిన్నెరసాని, తాలిపేరు జలాశయాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్ట్‌ల గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.**

సాక్షి, కొత్తగూడెం: మూడురోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. శనివారం చర్ల మండలంలో అత్యధికంగా

మిగతా 2వ పేజీలో ▶

# గంగమ్మ పరవళ్లు


వరదనీటితో కళకళలాడుతున్న పెదవాగు ప్రాజెక్ట్

▶మొదటి పేజీ తరువాయి

84.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, జిల్లాలో సగటున 41.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. తాలిపేరు ప్రాజెక్టు 11 గేట్లను 12 అడుగుల మేర ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ఇక ఆర్.కొత్తగూడెం నుంచి పున్నపల్లి వెళ్లే మార్గంలో చింతగుప్ప వద్ద చింతవాగు పొంగడంతో అవతలవైపు ఉన్న 5 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదమిడిసలేరు నుంచి బత్తినపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న రెండు ప్రధాన వాగులు రెండురోజులుగా ప్రవహిస్తుండటంతో బత్తినపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల్లో శనివారం కూడా ఎడతెరపిలేకుండా వర్షం కురిసింది. జోరుగా కురిసిన వర్షంతో అశ్వారావుపేట మండలంలోని గుమ్మడివల్లి వద్దగల పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు పోటెత్తింది. అధికారులు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి 2820 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేశారు. గుమ్మడవల్లి – వడ్డెర రంగాపురం, అనంతారం, పండువారిగూడెం, వాగొడ్డుగూడెం గ్రామాల వద్ద వాగులు పొంగిపోరలడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ములకలపల్లి మండలంలో మూకమామిడి ప్రాజెక్టు అలుగు పారి ప్రవహిస్తుంది. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టు నీటిమట్టం 406.20 అడుగులకు చేరుకుంది. మండలంలోని ముర్రేడు వాగు, బూడిదవాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. జగన్నాథపురంతోపాటు మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలు వర్షపు నీరు కారణంగా జలమయమయ్యాయి. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రస్తుతం 275 మిలియన్ క్యూబిక్ ఫీట్ వరకు నీటిమట్టం ఉంది. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 345 ఎంసీఎఫ్‌టీలు కాగా ప్రస్తుతం ఉన్న నీటితో కుడి, ఎడమ కాల్వల ద్వారా పంటలకు నీళ్లను వదులుతున్నారు. బూర్గంపాడు, అశ్వాపురం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని కిన్నెరసాని, మల్లన్న, ఏడుమెలికల వాగు, పెద్దవాగు పొంగి ప్రవహిస్తున్నాయి. వాగులు పొంగడం మూలంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గుండాల మండలంలో ప్రభుత్వ ఆస్పత్రిలో కొడవటంచ గ్రామానికి చెందిన మహిళకు కాన్పు కాగా ఆమెను ఇంటికి తీసుకెళ్లే క్రమంలో కిన్నెరసాని వాగు పొంగి ప్రవహిస్తున్న కారణంగా అమ్మఒడి వాహనంలో ఆమెను ఇంటికి తరలించారు. రెండుమూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నా పంటపొలాల్లోకి వర్షపునీరు అధికంగా వచ్చి చేరడంతో కొన్ని పంటలు నీటమునిగే పరిస్థితి నెలకొంది.

**చర్ల:** తెలంగాణ రాష్ట్రంతో పాటు తాలిపేరు ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతమైన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్, దంతెవాడ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. శనివారం ప్రాజెక్ట్‌లోకి వరద ఉధృతి మరింతగా పెరిగింది. దీంతో 11 గేట్లను పూర్తిగా (12 అడుగులు) ఎత్తివేసి 42150 క్యూసెక్కుల చొప్పున వరదనీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 74 మీటర్లు కాగా... ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహం, ప్రాజెక్ట్ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్ట్ నీటి మట్టాన్ని 71.70 మీటర్లుగా క్రమబద్ధీకరిస్తున్నారు. శనివారం ప్రాజెక్ట్ వద్ద 10.10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రాజెక్ట్ డీఈ మల్లిఖార్జునరావు, జేఈ వెంకటేశ్వరావు ప్రాజెక్ట్ వద్ద ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**పెదవాగు కళకళ**

**అశ్వారావుపేటరూరల్:** మండల పరిధిలోని గుమ్మడవల్లి వద్దగల పెదవాగు ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు పోటెత్తింది.ప్రాజెక్టుకు ఎగువ భాగంలో ఉన్న గుబ్బల మంగమ్మ వాగు, పెదవాగు, చిన్నవాగులతోపాటు, కావడిగుండ్ల వద్దగల వాగులు పొంగి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రాజెక్టు నీటి సామర్థ్యానికి మించి వరదనీరు వచ్చి చేరుతుండటంతో అప్రమత్తమైన నీటి పారుదల శాఖ అధికారులు వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ఒక గేటు ఎత్తి 2820 క్యుసెక్కుల జలాలు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఏఈఈ కిషోర్ వర్మ విలేకరులకు తెలిపారు.

**కిన్నెరసాని 3 గేట్లు ఎత్తివేత**

**పాల్వంచరూరల్:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కిన్నెరసానికి వరద ఉధృతి పెరుగుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు ముందుజాగ్రత్త చర్యగా శనివారం రాత్రి 10 గంటల నుంచి 3 గేట్లను ఎత్తి నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. 407 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన కిన్నెరసాని రిజర్వాయర్‌లోకి 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లోగా ఉండటంతో, 406.20 అడుగులకు నీటిమట్టం చేరుకుందని ప్రాజెక్టు పర్యవేక్షణ ఇంజనీర్ తెలిపారు. వరద ఉధృతి పెరుగుతుండటంతో మూడు గేట్లను ఎత్తి 8 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేసినట్లు చెప్పారు. వరద ఉధృతికి ఇంకా పెరిగితే ఆదివారం కూడా నీటిని విడుదల చేస్తామన్నారు.

## హైదరాబాద్‌కు రెండు ఏసీ బస్సులు

ఆర్టీసీ ఆర్ఎం శివకుమార్


మాట్లాడుతున్న ఆర్ఎం శివకుమార్

**కొత్తగూడెంఅర్బన్:** కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు త్వరలో రెండు రాజధాని ఏసీ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శివకుమార్ తెలిపారు. శనివారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో యాంటి లాక్ బ్రేక్ సిస్టమ్‌పై డ్రైవర్లకు, కండక్టర్ల శిక్షణ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిపోలలో డ్రైవర్ల కొరత ఉండడంతో కొత్త సర్వీసులను ఏర్పాటు చేయలేకపోతున్నామన్నారు. డ్రైవర్ల సంఖ్యను బట్టి, ప్రయాణికుల అవసరాలకు తగినట్లు అన్ని రూట్లకు బస్సులను నడుపుతామన్నారు. కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ శ్రీకృష్ణ, డిపో మేనేజర్ నాగేశ్వరరావు, భద్రాచలం డిపో మేనేజర్ నర్సింహారావు పాల్గొన్నారు.



## ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో జిల్లాదే అగ్రస్థానం

**చంద్రుగొండ:** మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌లో రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉందని వ్యాక్సినేషన్ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ వినోద్ తెలిపారు. చంద్రుగొండలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2.66 లక్షల మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 80 వేల మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశామని తెలిపారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 25వ, తేది వరకు సాగుతుందన్నారు. అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగభూషణం, ఆర్‌బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్, పీహెచ్‌సీ సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## సమన్వయంతో పనిచేయాలి

గణేష్ ఉత్సవాల సమీక్ష సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ

**కొత్తగూడెంరూరల్:** వినాయకచవితి పండగను భక్తులందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో వినాయకచవితి ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా విగ్రహాల ఏర్పాటు కోసం మండపాలు, మైకు కోసం పోలీసు వారి అనుమతి తీసుకోవాలని సూచించారు. మండపాల్లో విద్యుత్ ఏర్పాట్లు కోసం అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా భద్రాచలం వద్ద గోదావరిలో నిమజ్జనం కోసం ఇతర జిల్లాలనుంచి సైతం విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, గజ ఈతగాళ్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. గత ఏడాది 549 విగ్రహాలను గోదావరిలో నిమజ్జనం చేశారని, నిమజ్జనానికి ముందు, తరువాతి రోజుల్లో కొత్తగూడెం, పాల్వంచ, సారపాక, భద్రాచలంలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ అంబర్‌కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రజలందరూ పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. భక్తులు ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రాంకిషన్, ఉత్సవ కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు, గుమలాపురం సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

**'ధాన్యం' కేంద్రాలపై జేసీ సమీక్ష**

**కొత్తగూడెం:** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అధికారులకు సూచించారు. శనివారం తన చాంబర్‌లో మార్కెటింగ్, పౌర సరఫరాలు, వ్యవసాయ, జీసీసీ, సహకార శాఖలతోపాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు తమ పరిధిలో ఎంతమేరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందనే అంశాలతో నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. డీఎస్‌ఓ అమృతరెడ్డి, మార్కెటింగ్ ఏడీ నరేందర్, వ్యవసాయ, జీసీసీ, రైస్ మిల్లర్స్ నాయకులు పాల్గొన్నారు.



GOVERNMENT OF TELANGANA
**WOMEN, CHILD, DISABLED & SENIOR CITIZENS WELFARE DEPARTMENT**
O/o. District Welfare Officer, WCD & SC Welfare, Bhadradri Kothagudem.

Rc.No.A/688/2017, Dated: 19.08.2017

**SHORT TIME TENDER NOTIFICATION**

Sealed tenders are invited for supply of Egg Racks & Name Boards to Anganwadi Centers of (11) ICDS Projects in Bhadradri Kothagudem District. For details and issue of tender schedules contact O/o. District Welfare Officer, WCD & SC Welfare, Bhadradri Kothagudem. Tender Schedule Cost of Rs.3,000/- (Rupees Three Thousand Only) in shape of D.D. in favour of District Welfare Officer, WCD & SC Welfare, Bhadradri Kothagudem payable at SBI, Main Branch, Kothagudem.

| | | |
|---|---|---|
| 1. Supply of Tender Schedule | : | 21.08.2017 to 04.09.2017 upto 12.00 Noon |
| 2. Receipt of tender | : | 04.09.2017 upto 5.00 P.M. |
| 3. Filization of Tenders at Joint Collector's Chamber, Bhadradri Kothagudem. | : | 06.09.2017 at 11.00 A.M. |

Sd/-
**District Welfare Officer**
WCD & SC Welfare,
Bhadradri Kothagudem District.

## ఖానాపురంలో పెద్ద మొత్తంలో..

# తినుబండారాల పట్టివేత



నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు



తయారు చేసిన వివిధ రకాల తినుబండారాలు

- అనుమతులు లేకుండా తయారు చేస్తున్న వ్యాపారి
- దాడులు చేసి పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు
- పరిశోధనకు శాంపిల్స్..

**ఖమ్మంఅర్బన్:** నగరంలోని 6వ డివిజన్ ఖానాపురం హవేలి పరిధిలోని మారుమూల ప్రాంతంలో ఒక ఇంట్లో ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ రకాల తినుబండారాల తయారీ కేంద్రంపై శనివారం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ ఆంజనేయులు, ఎస్‌ఐ కరుణాకర్‌ల ఆధ్వర్యంలో దాడులు చేసి అక్రమంగా తయారీ స్థావరాన్ని గుర్తించి స్థానిక అర్బన్ పోలీసులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం తమిళనాడుకు చెందిన సత్యవర్ధన్ ఇంట్లో 7 సంవత్సరాలుగా వివిధ రకాల స్వీట్సు, చిప్స్, కారపూస, కార తదితర తినుబండారాలు తయారీ చేస్తూ నగరంతో పాటు, చుట్టు పక్కల గ్రామాల్లోని చిన్న చిన్న దుకాణాల్లో అమ్మకాలు చేస్తుంటారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మిషన్ల ద్వారా ప్యాకింగ్ చేసి అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. 35 సంవత్సరాలపైగానే సత్యవర్ధన్ వ్యాపారం సాగిస్తున్నట్లు తెలిపారు. గతంలో నగరంలోని గట్టయ్య సెంటర్‌లో తయారు చేసి అమ్మకాలు చేసినట్లు, 7 సంవత్సరాలు క్రితమే ఖానాపురంలో స్థలం కొని ఇంటి నిర్మాణం చేసి అక్కడే తయారు చేసి అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్యాకెట్స్‌తో పాటు, తరలించడానికి సిద్ధంగా వ్యాన్‌లో ఉన్న వివిధ రకాల తినుబండారాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్న నిల్వలపై అర్బన్ ఎస్‌ఐ మొగిలి కేసు నమోదు చేసి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాణ్యత కోసం శాంపిల్స్ తీశారు. తయారీకి ఉపయోగించిన నూనె, ఉపయోగించిన వివిధ రకాల పిండిని పరిశోధనకు పంపడం జరుగుతుందని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ అధికారులతో పాటు, ఎస్‌ఐ మొగిలి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది కోటి, రాకేష్, శ్రీను, మల్లేష్ ఉన్నారు.

### నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**భద్రాచలం:** ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ భద్రాచలం ఆధ్వర్యంలో పట్టణంలోని పలుచోట్ల నాటుసారా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్ జయ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆదర్శనగర్, అశోక్‌నగర్, రెవెన్యూ కాలనీ, జగదీష్ కాలనీ, చప్టాదిగువ, శిల్పినగర్, కొర్రాజుల గుట్ట, రాజుపేట, ఏఎస్ఆర్ కాలనీ, ఎఎంసీ కాలనీ, మార్కెట్ ఏరియాల్లో, బూర్గంపాడు మండలం సారపాక, గాంధీనగర్, భాస్కర్‌నగర్, ఇరవెండి, మోతె గ్రామాల్లో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 8 లీటర్ల నాటుసారాను, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించి నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ శైలజ, హెడ్‌కానిస్టేబుల్స్ వీరబాబు, ఎస్డీ అలీం, సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## పాఠశాలలోకి పాము పిల్లలు

**దమ్మపేట(అశ్వారావుపేట):** ప్రభుత్వ పాఠశాలలోకి పాము పిల్లలు వచ్చిన సంఘటన శనివారం మండల పరిధిలోని మండలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు పాఠశాల సమీప తోటల్లోంచి ఈ పాము పిల్లలు వచ్చి ఉంటాయని ఉపాధ్యాయులంటున్నారు. పాఠశాల్లోకి పాము పిల్లలు రావడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. శనివారం సాయంత్రం పాఠశాల గదుల్లోకి వచ్చిన ఐదు పాము పిల్లలను విద్యార్థులు చంపారు. ఇంకా ఎన్ని పాములు పాఠశాలలోకి వచ్చి ఉంటాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.



విద్యార్థులు చంపిన పాము పిల్లలు

### అనారోగ్యంతో సీనియర్ ఇంజనీర్ మృతి

**టేకులపల్లి(ఇల్లెందు):** మండలానికి చెందిన సీనియర్ ఇంజనీర్ గొగ్గెల రంగయ్య (54) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కేటీపీఎస్‌లో ఏడీఈగా పని చేస్తున్న ఆయన అనారోగ్యం కారణంగా శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. టేకులపల్లి మండలం బద్దుతండా పంచాయతీ అందుగులగూడెంకు చెందిన రంగయ్య మండలంలోనే మొట్టమొదటి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశాడు. రంగయ్య మృతి పట్ల ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మోకాళ్ల శ్రీనివాస్‌రావు సంతాపం తెలిపారు. మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కేయూ పీజీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆహ్వానం

**ఖమ్మంజెడ్పీసెంటర్:** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఈ విద్యా సంవత్సరానికి పీజీ ప్రథమ సంవత్సరం స్పాన్సర్ కోటాలో ప్రవేశాలకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొ.వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డా.వై.వెంక య్య, డా.టి.రాజకొమరయ్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. స్పాన్సర్డ్ కోటా నందు ఎంఎల్ఐఎస్‌సీ కోర్సు నందు 4సీట్లు, ఎంఎస్సీ బాటనీలో 4 సీట్లు, ఎంఎస్సీ 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ నందు ఆరు సీట్లు, ఎంఎస్సీ 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీనందు ఆరు సీట్లు, పీజీ ఎంఎస్‌డబ్ల్యూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి నందు 10సీట్లు ఉన్నాయన్నారు. ఈ సీట్ల లో చేరదలచిన విద్యార్థులు కేయూపీజీ సెట్ 2017 ఎంట్రెన్స్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండి ఏదైనా సంబంధిత పరిశ్రమలు, కంపెనీలు(సంస్థలు)నుంచి ఆమోద పత్రం తీసుకుని కోర్సుకు సం బంధించిన పూర్తి ఫీజును చెల్లించేలా తమ బయోడేటా పత్రాన్ని పూర్తిచేసిన దరఖాస్తులను అందించాలన్నారు. సంబంధిత దరఖాస్తులను డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్మిషన్స్‌లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో డైరెక్టరేట్ ఆఫ్ఎడ్మిషన్స్ కార్యాలయంలో 27లోగా సమర్పించాలన్నారు. పూర్తి వివరాలను డైరెక్టర్ కార్యాలయం వరంగల్‌లో సంప్రదించాలన్నారు.

### గుండెపోటుతో కార్మికుడి మృతి

**పాల్వంచరూరల్(కొత్తగూడెం):** కేటీపీఎస్‌లో 15 సంవత్సరాలుగా కాంట్రాక్టు వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్న కార్మికుడు క్రమబద్ధీకరణ జాబితాలో తన పేరు రాలేదనే మనస్థాపంతో గుండెపోటు రావడంతో మృతిచెందాడు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక వెంగళరావు కాలనీకి చెందిన రఫీ (44) కేటీపీఎస్ 6వ దశలో అత్యవసర వాహన డ్రైవర్‌గా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్నాడు. విధి నిర్వాహణలో అస్వస్థతకు లోనయ్యాడు. దీంతో కేటీపీఎస్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అక్కడ ఆక్సిజన్ లేకపోవడంతో పాల్వంచ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కొత్తగూడెంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా శనివారం సాయంత్రం మృతిచెందాడు. మృతునికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

### పురుగు మందుతాగి యువకుడి ఆత్మహత్య



సున్నం సురేష్ (ఫైల్)

**ములకలపల్లి(అశ్వారావుపేట):** మద్యానికి బానిసై మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని జగన్నాథపురం పంచాయతీ చింతపేటలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చింత పేట గ్రామానికి చెందిన సున్నం సురేష్(20) రెండు సంవత్సరాలుగా ఎటువంటి పనులకెళ్లకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. ఇంట్లో ఉన్న నగదు తీసుకెళ్లి ఖర్చుపెట్టి మద్యానికి బానిసగా మారాడు. 10రోజులనుంచి ఇంట్లో పూటగడవని పరిస్థితి ఏర్పడింది. దీంతో మనస్థాపం చెంది మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఎస్సై ఎల్ రవిందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

### రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



బుచ్చిరాములు మృతదేహం

**రఘునాథపాలెం:** వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం బ్యాంక్‌లో అప్పుకోసం ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో శుక్రవారం గుర్తు తెలియని ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన రైతు మాలోత్ బుచ్చిరాములు (50) చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్‌ఐ గోపి కథనం ప్రకారం మండలంలోని గడ్డికుంట తండాకు చెందిన మాలోత్ బుచ్చిరాములు ఖమ్మంలోని బ్యాంక్‌లో రైతు రుణాలు తీసుకోవడానికి వెళుతున్న క్రమంలో చిలకలతండా మామిడితోట మూలమలుపు వద్ద ఆటోఢీకొట్టింది. తీవ్ర గాయాలైన బుచ్చిరాములుని వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కమిలి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**అశ్వారావుపేటరూరల్:** లారీ ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శనివారం మండలంలో జరిగింది. ఎస్‌ఐ బాల్తే సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దమ్మపేట మండలంలోని లచ్చాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి శ్రీహరి(39) ద్విచక్రవాహనంపై ఏపీలోని జంగారెడ్డిగూడేనికి వెళ్లి వేరుశనగ ఆడించే మిల్లు సామగ్రి కొనుగోలు చేసుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో అశ్వారావుపేట మండలంలోని పాపిడిగూడెం సమీపంలోని మూలమలుపు వద్ద అశ్వారావుపేట నుంచి జంగారెడ్డిగూడేనికి పామాయిల్ గెంజల లోడుతో వస్తున్న లారీఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. దాంతో ద్విచక్రవాహనంపై ఉన్న శ్రీహరి తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడిక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన లారీ అదుపు తప్పి బోల్తా పడింది. దాంతో సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**శ్రీహరి మృతితో లచ్చాపురంలో విషాదఛాయలు**

**దమ్మపేట:** కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీహరి అకాల మరణంతో లచ్చాపురంలో విషాదం అలముకుంది. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవాడని గ్రామస్తులు పేర్కొన్నారు.

### చెల్లని చెక్కు కేసులో ఆరు నెలల జైలు శిక్ష

**భద్రాచలం:** చెల్లని చెక్కు కేసులో ముద్దాయి రుప్పా దుర్గాప్రసాద్‌కు 6 నెలలు జైలుశిక్ష, రూ.2 లక్షల నష్టపరిహారం, రూ.10వేలు జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కేవీపీ బులికృష్ణ శనివారం తీర్పునిచ్చి నట్లు లాయర్ తాండ్ర కిరణ్మయి తెలిపారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన గడ్డం సంపూర్ణ వద్ద నుంచి అదే గ్రామానికి చెందిన ఐటీసీ పీఎస్‌పీడీ ఉద్యోగి రుప్పా దుర్గాప్రసాద్ తన కుటుంబ అవసరాల నిమి త్తం రూ.7లక్షలు అప్పుగా తీసుకున్నారు. సదరు అప్పు తిరిగి చెల్లించే నిమి త్తం ముద్దాయి దుర్గాప్రసాద్, సంపూర్ణ పేరు మీద రూ.7లక్షలకు చెక్కు ఇచ్చా డు. ఆ చెక్కును బ్యాంకులో వేయగా చెల్లుబాటు కాలేదు. దీంతో సంపూర్ణ భద్రాచలం ప్రథమశ్రేణికోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి విచారించి సద రు దుర్గాప్రసాద్ నేరం చేసినట్లుగా భావించి పై విధంగా తీర్పునిచ్చారు. ఈ కేసులో ఫిర్యాది తరుపున తాండ్ర కిరణ్మయి న్యాయవాదిగా వ్యవహరించారు.

### మొబైల్ షాపులో చోరీ

**పర్ణశాల(భద్రాచలం):** సీతానగరం గ్రామంలోని ఓ మొబైల్ షాపులో శుక్రవారం రాత్రిచోరీ జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం ఎస్‌కె.అజరుద్దీన్‌కు చెందిన మొబైల్ షాపు పక్కన గల తలుపులను పగుల గొట్టి దొంగలు ఫోన్లతో పాటు మెమరి కార్డులు, చెప్పులు, రూ.30 వేల నగదు దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

## వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

### ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 29.6 | 26.0 |
| కోల్‌కతా | 32.7 | 27.2 |
| బెంగళూరు | 28.6 | 20.3 |
| ముంబై | 27.8 | 25.6 |
| చెన్నై | 34.3 | 24.6 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| నెల్లూరు | 34.6/28.0 | కర్నూలు | 29.1/23.2 |
| చిత్తూరు | 34.4/26.2 | నల్లగొండ | 28.6/23.4 |
| తిరుపతి | 34.4/26.2 | గుంటూరు | 28.2/24.0 |
| అనంతపురం | 33.8/24.7 | కాకినాడ | 27.5/24.7 |
| శ్రీకాకుళం | 32.5/25.5 | ఖమ్మం | 27.0/19.4 |
| విజయనగరం | 32.5/25.5 | కరీంనగర్ | 26.2/23.3 |
| కడప | 31.2/24.5 | వరంగల్ | 26.1/24.0 |
| ఒంగోలు | 29.8/24.9 | నిజామాబాద్ | 26.0/23.5 |
| ఏలూరు | 29.8/24.6 | మహబూబ్‌నగర్ | 26.0/22.5 |
| రాజమండ్రి | 29.8/24.6 | ఆదిలాబాద్ | 26.0/21.3 |
| తాడేపల్లిగూడెం | 29.8/24.6 | హైదరాబాద్ | 25.7/21.9 |
| విశాఖపట్నం | 29.3/26.0 | రంగారెడ్డి | 25.7/21.1 |
| విజయవాడ | 29.1/24.1 | మెదక్ | 25.4/21.5 |

## బుల్లితెర


www.sakshi.com

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి




**మూవీస్ నౌ**
ఉ.08.30 సింద్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




**హెచ్‌బీవో**
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్




**స్టార్ మూవీస్**
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



**మా మూవీస్**
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



**జీ సినిమా**
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

## తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

**సేవలు**

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



## భద్రాద్రి సమాచారం

తెల్లవారుఝామున 4.30 దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00 వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30 వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00 గం.లకు ఆలయం మూసివేత


## మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పంట ఉత్పత్తుల ధరలు

| | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| మొక్కజొన్న | -- | -- |
| పెసలు | 4,950 | 3,000 |
| కందులు | 4,250 | 3,600 |
| మినుములు | 4,500 | 4,500 |
| బొబ్బర్లు | -- | -- |
| వేరుశనగ | -- | -- |
| ఎండుమిర్చి | 5,500 | 2,000 |
| మిర్చి తాలు | 1,500 | 1,000 |
| పత్తి | 5,100 | 4,750 |

–ఖమ్మం, వ్యవసాయం



| చికెన్ (సుగుణ) | స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|
| | 144 | 168 |

# దేవాలయాల అభివృద్ధి ప్రశంసనీయం

## టీఎస్ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్

భద్రాచలం: తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేస్తు న్న కృషి ప్రశంసనీయమని టీఎస్ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు. శనివారం తెలంగాణ టూరిజం హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి, ఎములాడ, మాదిరిగా భద్రాద్రి కూడా అద్భుతమైన దేవాలయంగా మారుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ముఖ్యమంత్రి తెలంగాణలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ముంపు మండలాలను ఒక్క ఆర్డినెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రాలో కలపడం దారుణమన్నారు. ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర ఏజన్సీలోని ఆదివాసీలదేనన్నారు. ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మూడేళ్లలోనే ఎన్నో అద్భుతాలు సాధించిందని, విద్యార్థులకు సన్నబియ్యం, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, 11నెలల్లోనే సీతారామ ప్రాజక్టును పూర్తి చేయడం గర్వకారణమన్నారు. ముంపు మండలాల్లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తెలంగాణకు రప్పించుకున్నామని, ఇంకా ఎవరైన ఉద్యోగులు ఉన్నా వారిని కూడా తెలంగాణకు రప్పిస్తామన్నారు. భద్రాద్రి రామాలయం అభివృద్ధితో పాటు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కూడ జరుగుతుందని తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటుతో ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉద్యోగులకు మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరముందన్నారు. అంతేకాక నూతన జిల్లాల్లో ఉద్యోగుల కొరత కూడా ఉందని తగిన సిబ్బందిని నియమించాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్1న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1, 2004 నుండి రద్దు చేసిన పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2004 తరువాత రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యూటీ కల్పించాలన్నారు. 20శాతం హెచ్ఆర్ఏ పొందుతున్న ఉద్యోగులు 14శాతం హెచ్ఆర్ఏ ఇస్తున్న చోట్లకు బదిలి అయినపుడు హెచ్ఆర్ఏను 20శాతం ఇవ్వాలని కోరారు.

# కేసీఆర్‌కు అవార్డు పట్ల మంత్రి తుమ్మల హర్షం

సాక్షి,ఖమ్మం: ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ప్రతిష్టాత్మకమైన 'అగ్రికల్చర్ లీడర్‌షిప్–2017' అవార్డు రావడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పాలసీ లీడర్‌షిప్ కేటగిరిలో సీఎం కేసీఆర్‌కు ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు. ఈ అవార్డు కోసం సీఎం కేసీఆర్ పేరును ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రతిపాదించిందని తెలిపారు. సెప్టెంబర్ 5న న్యూఢిల్లీలోని తాజ్‌ప్యాలెస్‌లో అంతర్జాతీయ వ్యవసాయ నాయకత్వ సదస్సులో అవార్డు ప్రదానం చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రికి భారత ఆహార, వ్యవసాయ మండలి అవార్డును అందజేస్తుందని వివరించారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అవిరళ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే ముఖ్యమంత్రికి అవార్డు రావడం పట్ల ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

# భద్రాద్రి ఫొటోగ్రాఫర్‌కు అవార్డు

హైదరాబాద్: భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలకు విజేతలకు హైదరాబాద్‌లో అవార్డులు ప్రదానం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాక్షి ఫొటోగ్రాఫర్ ఆర్‌దశరథ్ ఎ.విభాగంలో కన్సోలేషన్ అవార్డును ఎంపీ కవిత చేతుల మీదుగా అందుకున్నారు.

# సెప్టెంబర్7న 'జనసేన' ఔత్సాహికుల వేదిక

సాక్షి, ఖమ్మం: రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలనే ఆసక్తి ఉన్న మేధావులు, యువతీ యువకుల కోసం జనసేన పార్టీ ఖమ్మంలో ఔత్సాహికుల వేదికను నిర్వహిస్తోందని జనసేన పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చేనెల 7న ఔత్సాహికుల వేదికను ఖమ్మం నగరంలోని బైపాస్‌రోడ్డు వద్ద గల ఎంబీ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేదికలో పాల్గొనేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుదారులకు ఈ–మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా వేదిక వివరాలు, సమయాన్ని జనసేన ప్రతి నిధులు తెలియజేస్తారని పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు వేదిక వద్దకు నేరుగా వచ్చి తమ పేరు నమోదు చేసుకుని పాల్గొనాలని సూచించారు.

## భవిష్యం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

**వృషభం:** రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

**కర్కాటకం:** ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

**సింహం:** ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

**కన్య:** అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

**తుల:** చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

**వృశ్చికం:** కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

**ధనుస్సు:** కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

**మకరం:** రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

**మీనం:** దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు



మన కొత్తగూడెం

Coal City

సాక్షి 5

భద్రాద్రి కొత్తగూడెం

Sunday Special

హలో సాక్షి..

కొత్తగూడెం అర్బన్ 9949702944, కొత్తగూడెం రూరల్ 7032022883, కొత్తగూడెం టౌన్ 8008091951, కొత్తగూడెం క్రైం 9177437663, రుద్రంపూర్ 9866929851, చుంచుపల్లి 9010302330, పాల్వంచ 9885250231, పాల్వంచ రూరల్ 9908224897

ఆదివారం I ఆగస్టు I 20 I 2017


## Public Demand

### గ్రంథాలయాన్ని తొలగించాలి



మున్సిపాలిటీ పరిధి రామవరంలోని పురాతన గ్రంథాలయం ఉంది. ప్రస్తుతం దాన్ని ఎవరూ ఉపయోగించడం లేదు. గ్రంథాలయ భవనం కూలే దశలోఉంది. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి గ్రంథాలయ భవనాన్ని తొలగించాలి. లేకుంటే భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

-సన్నీ, రామవరం

### గుంతలను పూడ్చాలి



పట్టణ పరిధిలోని హెడ్డాఫీసు ఏరియా నుంచి పాత బస్ డిపో వరకు గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించాలి. ఇటీవల పడిన వర్షాలకు రహదారులపై గుంతలు పడి రాళ్లు తెలుతున్నాయి. దీని వల్ల ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురి అవుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలి.

-నర్సయ్య, కొత్తగూడెం

### బోర్లకు మరమ్మతులు చేయించాలి



పట్టణంలోని అనేక వార్డుల్లో చేతి పంపులు, బోర్లు మరమ్మతులకు గురై ఉన్నాయి. ఫలితంగా నీటి సమస్య తలెత్తుతోంది. ప్రధానంగా ఇందిరమ్మ కాలనీలో బోర్లు మరమ్మతులకు గురై ఉన్నాయి. కిన్నెరసానీ పంపులు రానప్పుడు అక్కడి ప్రజలు నీటి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సమస్య పరిష్కారంపై దృష్టి సారించాలి.

-నాగయ్య, రామవరం

## ఆధ్యాత్మికం



*కొత్తగూడెంటౌన్: సెయింట్ ఆండ్రూస్ పరి దేవాలయం (సీఎస్ఐ)గా పిలువబడే ఈ చర్చి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఉంది. మెదక్ చర్చి తరువాత రెండో అతి పెద్ద చర్చిగా ఇది గుర్తింపు పొందింది. డోర్నకల్ డయాసిస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఒకే సారి 4 వేల మందికి పైగా ఈ దేవాలయంలో ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంది. 2005 మే 1న చర్చిని ప్రారంభించారు.*

## సెల్ఫీ

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలోని మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇలా సెల్ఫీ దిగారు.



## హోండా బీఆర్‌వీ



### కొత్త కారు

కారు: బీఆర్‌వీ

**ధర**

- బేసిక్ వెహికిల్ : రూ.12 లక్షలు
- హెచ్‌ఎంటీ (బీఆర్‌వీ) :రూ.13.60 లక్షలు
- వీఎంటీ (బీఆర్‌వీ) :రూ.14.80 లక్షలు
- ఈఎక్స్ (బీఆర్‌వీ) :రూ.15.90 లక్షలు

కొత్తగూడెంరూరల్: హోండా కార్ల వాహన శ్రేణిలో కొత్త మోడల్ 'బీఆర్‌వీ' ఇటీవల జిల్లా మార్కెట్‌లోకి వచ్చింది. లక్ష్మీదేవిపల్లిలోని గ్రీన్‌హోండా షోరూంలోకి ఈ వాహనం అందుబాటులోకి వచ్చినట్లు మేనేజర్ రమేష్ తెలిపారు. లీటర్ డిజిల్‌కు 24 కిలోమీటర్ల మైలేజ్, 7 సీటర్స్, గ్రౌండ్ క్లియరెన్స్ 210, 1500 సీసీ, సెంట్రల్ ఏసీ, రెండు ఎయిర్ బ్యాగ్స్, యాంటీ బ్రేక్ సిస్టమ్, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, 4 పవర్ విండోస్ దీని ప్రత్యేకతలు..

## వార్డు సమస్యలు.. కౌన్సిలర్ వాయిస్

29వ వార్డు

### కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి



వార్డులో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమావేశాలు, మెప్మా గ్రూప్ మీటింగులు ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేదు. కమ్యూనిటి హాల్ నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు వినతులు అందజేసినా ప్రయోజనం లేదు.

-వై.ఇందిర, కౌన్సిలర్

కొత్తగూడెంఅర్బన్: మున్సిపాలిటీ పరిధి లోని 29వ వార్డులో ప్రజలకు కనీస వసతులు కరువయ్యాయి. స్థానిక కూలీలైన్ ఏరియాలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. ఫలితంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- కూలీలైన్ ఏరియాలో 500గృహలు,3వేల మంది జనాభా ఉన్నారు.



- ఇప్పుడు ఉన్నవన్నీ 25 సంవత్సరాల కిత్రం వేసినవే.. అన్ని వీధుల్లో నూతనంగారోడ్ల నిర్మా ణం చేపట్టాలి.
- చెత్తాచెదారం వేయడానికి డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలి.
- తాగునీటి సమస్య బాగా ఉంది. కిన్నెరసాని నీటిని ప్రతిరోజు సరఫరా చేయాలి

# జల దిగ్బంధనంలో గుండాల మండలం



నర్సాపురం-గుండాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న మల్లన్న వాగు

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- నిండిన చెరువులు, కుంటలు
- రాకపోకలకు అంతరాయం

**గుండాల:** రెండు రోజులుగా కురుస్తున్న వానలతో వాగులు ఉప్పొంగగా మండలం జల దిగ్బంధంలో చిక్కుకుంది. ఈ వానలు తగ్గుముఖం పట్టినా వాగులు ఉగ్రరూపం దాల్చాయి. కిన్నెరసాని, మల్లన్నవాగు, ఏడుమెళికల వాగు, దున్నపోతులవాగు, నడివాగు ఉప్పొంగి ప్రవహించాయి. చిన్న చిన్న వాగులు సైతం ఉధృతంగా ప్రవహించాయి. దీంతో గుండాల మండలంలోని చెట్టుపల్లి, సాయనపల్లి పంచాయతీ పరిధిలోని 30 గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎడతెరిపిలేని వర్షానికి గుండాల ఊరచెరువు, సాయనపల్లి భీమునిపాదం, ముత్తాపురం నిమ్మవాగు, కొడవటంచ ఇసుకవర్రె చెరువు, జగ్గాయిగూడెం క్రిష్టాచెరువు, చిన్నచిన్న కుంటలు నిండిపోయి అలుగులు పోస్తున్నాయి. అటు అలుగులు, ఇటు వర్షానికి వాగులు ఉగ్రరూపం దాల్చగా చుట్టుపక్క గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మండలంలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వంట సామగ్రి, ఎరువులు, పురుగుమందులు తదితర అవసరాల నిమిత్తం వాగులపై సాహసాలు చేస్తున్నారు. పాఠశాలలు మూతపడ్డాయి. అధికారులు సైతం రెండు రోజులుగా గ్రామాల్లోకి వెళ్లని పరిస్థితి. అంతర్గత రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.



కొడవటంచ బ్రిడ్జిపై నుంచి కిన్నెరసాని వాగు ఉధృతి

## రామయ్యకు కన్నుల పండువగా సువర్ణ తులసి అర్చన

**భద్రాచలం:** శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సీతారాములకు శనివారం సువర్ణ తులసి అర్చన కన్నులపండువుగా నిర్వహించారు. ఒక్కొక్క సువర్ణ తులసి దళాన్ని రామయ్య వారి పాదాల చెంత ఉంచి నిర్వహించిన ఈ పూజలో పాల్గొన్న భక్తుల మది రామమయమైంది. అనంతరం కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. గర్భగుడిలో స్వామివారికి సుప్రభాతసేవ, సేవా కాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. పవిత్ర గోదావరి నది నుంచి అర్చకులు, ఆస్థాన విద్యాంసుల మంగళవాయిద్యాల నడుమ తీసుకొచ్చిన గోదావరి పుణ్యజలాలతో భద్రునిగుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అర్చకులు వైభవోపేతంగా రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

## పామాయిల్ రైతులకు నగదు చెల్లింపు

**అశ్వారావుపేటరూరల్:** పామాయిల్ రైతులకు చెల్లించాల్సిన పామాయిల్ గెలల నగదు శనివారం విడుదలైనట్లు డివిజనల్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మండల పరిధిలోని నారంవారిగూడెంలోని పామాయిల్ నర్సరీలో విలేకరులతో మాట్లాడుతూ పామాయిల్ రైతులకు ఆగస్టు నెల 7 నుంచి 13 వరకు చెల్లించాల్సిన సుమారు రూ.3 కోట్ల 85 లక్షల 33 వేలు బ్యాంక్ ఖాతాల్లోకి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నగదును 737 మంది పామాయిల్ రైతులకు చెల్లించినట్లు ఆయన వివరించారు.

# సాక్షి సండే క్లాసిఫైడ్స్

### Education

■ మదీన & నవభారత్ హిందీ పండిట్ కళాశాల, కర్నూలు. 2017-2018 బ్యాచ్ హిందీ పండిట్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. Note : మధ్యవర్తులను నమ్మవద్దు. కరస్పాండెంట్ – 88855 05185, ప్రిన్సిపల్ – 96426 57140, [L-598016]

■ డైరెక్ట్:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్–2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597393]

### HOME TUTION

■ Venu Home tutions 1st to Inter all subjects EMCET, IIT, JEE, Spoken English, Polytechnic, Welcome to tutors. 9581090860, 9059397379. [M-855907]

### SPOKEN ENGLISH

■ Greetings from Medha Language theatre Spoken English Simplified by Dr. A. Chiranjeevi. New Batch Commencess from 21st August. 9618298908, 08742-298989. [M-855938]

### Real Estate

### INDEPENDENT HOUSE

■ ఖమ్మం నుండి మారెమ్మ గుడివైపు శ్రీఆదిత్య టౌన్ షిప్ నందు 155 నార్త్ ఫేసింగ్, 165 (వెస్ట్ ఫేసింగ్) ఇల్లు అమ్మకానికి కలవు. 95% బ్యాంక్‌లోన్. 7731054616. [M-855939]

### PLOT FOR SALE

■ ఓపెన్‌ప్లాట్స్ : ఖమ్మం 3 కి.మీ. దూరంలో మహబూబాబాద్ వైపు బ్లాక్‌టాప్ రోడ్స్, కరెంట్, ల్యాండ్ కన్వర్షన్ ఇంటి నిర్మాణానికి అనువైన ప్లాట్ (ఈస్ట్/ వెస్ట్ ప్లాట్స్) అమ్మబడును. 9989314086, 7993841894. [M-855933]

■ ఖమ్మం వరంగల్ క్రాస్‌రోడ్ వరంగల్ పోయే రోడ్డు నందు ట్రాక్టర్ షోరూమ్ ప్రక్కన మెయిన్ రోడ్డుకు, పడమర ఫేస్ / దక్షిణం ఫేస్ కలిగినది. 440 గజాల స్థలం అమ్మబడును. 9985373299. [M-855943]

■ Medchal HMDA Prime Villa Plots NH-44 Facing Venture Gated Community all Amenities Direct Access to Medchal Rly. Stn. Spot Reg. 70% Loan. 9963584000, 9959392345. [H-693483]

### TO-LET

■ ఖమ్మం వీడీవోస్ కాలనీ ACB ఆఫీస్ ప్రక్కన 2 పోర్షన్స్ ఆఫీస్‌లకు, చిట్‌ఫండ్స్‌కు, ఇనిస్టిట్యూట్ లకు, ఇన్సూరెన్స్ కంపెనీలకు అన్ని సౌకర్యము లతో అద్దెకు ఇవ్వబడును. 9440987434, 9440450314. [M-855941]

### HOUSE FOR SALE

■ ఖమ్మం బస్టాండ్ 1 కిలోమీటరు దూరం వెంకటేశ్వరనగర్ నందు 4గదుల ఇల్లు 87 గజాలు 10 లక్షలకే అమ్మబడును (నో బ్రోకర్స్). సెల్: 9618170959. [M-855944]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 8897738975, 9505666778. [H-693348]

### FLAT FOR SALE

■ ఖమ్మం, ముస్తఫానగర్, బోనకల్ రోడ్డుకు అతి సమీపంలో తూర్పు ఫేసింగ్ మూడువైపులా వెంటిలేషన్‌తో 912 SFT, 2BHK అపార్ట్‌మెంట్‌లు అమ్మకానికి కలవు. రూ.18 లక్షల నుండి ప్రారంభం. 9494863853. [M-855885]

### R/E WATNED

■ WANTED 10 to 100 Acres of Lands Contact : Phone 07708215904 / 08667645151. [IA-6651]

### Services

### PACKERS & MOVERS

■ మీరు ఇల్లు మారుతున్నారా! అయితే మేమున్నాం. గాయత్రి ప్యాకర్స్ & మూవర్స్, ఖమ్మం (ALL OVER INDIA). 9247881187, 9393769347. [M-855693]

### మ్యారేజ్ లైన్స్

■ కీర్తి మ్యారేజ్ లైన్స్ : మీ అభిరుచికి తగిన అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు చూపించబడును. ఖమ్మం. ప్రొ॥ వెగ్గళం రమణాచారి, సెల్ : 8008374297, 9059580770 [M-855682]

### సూరత్ సిల్క్స్

■ సూరత్ శారీస్, మీనా కాటన్, బనారస్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీలు, బ్లౌజులు, లైనింగ్, లెగ్గిన్స్, టాప్స్ హోల్‌సేల్ వ్యాపారం. అజీజ్ స్ట్రీట్, ఖమ్మం. 9542737379. [M-855879]

### FAMILY CARE

■ ఎవరికీ చెప్పుకోలేక, ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో అర్థం కాని వ్యక్తిగత, కుటుంబ, భార్యాభర్తల మనస్పర్థలు, వేధింపులు, ఆందోళనలు, పోలీస్, కోర్టు విషయాలలో కుటుంబ మరియు న్యాయసలహాలకై- ఖమ్మం. 8374734507. [M-855863]

### MARRIAGE SERVICES

■ Kalyana's మ్యారేజ్‌బ్యూరో ఈవెంట్ మేనేజర్. అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు కుదర్చబడును. అన్ని పార్టీలకు, ఫంక్షన్‌లకు ఈవెంట్ ఆర్గనైజ్ చేయబడును. 9966212571. [M-855936]

### APPLE DIAGNOSTIC

■ జనరల్ హెల్త్ ప్యాక్: షుగర్, కొలెస్ట్రాల్, కిడ్నీ, కామెర్లు పరీక్షలు. 490/–రూ॥లలో మరియు షుగర్ డాక్టర్ కన్సల్టెన్సీ ఫ్రీ. హోం సర్వీస్ సౌకర్యం. APPLE డయాగ్నస్టిక్ & డయాబెటిక్. జెడ్పీ సెంటర్, వైరారోడ్, ఖమ్మం. 9063100300, 9885314388. [M-855868]

### యాత్రలు

■ 2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారధం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్.. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

### BEAUTYPARLOR FOR SALE

■ ఖమ్మం పట్టణంలో అన్ని హంగులతో కూడిన మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న బ్యూటీ పార్లర్ అమ్మబడును. సంప్రదించండి: 9505253253. [M-855940]

■ ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న బ్యూటీపార్లర్ మరియు ఫర్నీచర్‌తో అమ్మబడును. 9959984122, 8008577673. [M-855942]

### BUSINESS OFFER

■ కేవలం తక్కువ పెట్టుబడితో ఇంటివద్దనే అగరబత్తి ప్యాకింగ్ చేస్తూ ప్రతినెల 3000/–ల నుండి 30,000/–ల వరకు. ఈ అవకాశం 10 మందికి మాత్రమే. 9666332323, 9603967415. [M-851538]

■ కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44327 & 91339 39828. [R-172]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడిదారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డేటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

### COMPUTERS

NPAV
PC, Laptop
Tablet, Mobile
सुरक्षा
Ransomware Protection
www.npav.net
92.72.70.70.50
98.22.88.25.66

### శ్రీకృష్ణ జ్యోతిష్యాలయం

■ మైసూర్‌కు చెందిన ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ జనార్ధన్ జ్యోషి గారు, మీ బొటన వ్రేలి ముద్ర, హస్త రేఖ,జాతకం చూసి సంపూర్ణ భవిష్యత్ చెప్పెదరు.అన్ని సమస్యలకు శాశ్వత, శాస్త్రోక్త, శీఘ్ర పరిష్కారం చూపెదరు. జాతకం లేని వారికి నామశాస్త్రం ప్రకారం చెప్పెదరు. & స్వచ్ఛమైన జాతి రాళ్ళు చెప్పెదరు. సంప్ర: 9908626148. [A-597607]

### Wanted

■ HELPERS with SSC / INTER / ITI / DIPLOMA. Contact: Sri. Chakradhar Engg.Pvt.Ltd. Beside APSEB Sub-station. Prakash Nagar, Khammam. 9542970088. [M-855934]

■ ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, నల్లగొండ జిల్లా పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీ గార్డ్స్ / సూపర్ వైజర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. ఆదిత్య థియేటర్ రోడ్, ఖమ్మం. 9010305219. [M-855937]

■ ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు. 26 సం॥లోపు వారు. 7th, 10th, ఇంటర్, ఒకేషనల్, డిగ్రీ. ఎటువంటి ఫీజులు లేవు. రూమ్‌ఫ్రీ. సంప్ర: 8187885713. [M-855878]

■ World's greatest business opportunity Part / full time earn to high income no investment. No door to door sales. Qul : any degree. B.Tech, MBA ✆ 96668 25999 [B-117]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం, విజయవాడలో వృద్ధులు, మంచాన వున్నవారికి సేవ చేయుటకు సేవాభావం గల ఆడ/మగ వారు కావలెను. మంచి జీతం + భోజనం. ✆ 95420 47788, 96032 03355 [B-560]

■ 7th, 10th, ఇంటర్, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 97057 11788. [R-840342]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

■ హైదరాబాద్‌లో PNSపెస్ట్ కంట్రోల్‌లో Maleహెల్పర్స్ బైక్ డ్రైవింగ్ వచ్చిన వారు కావలెను. అ: 10th పాస్/ ఫెయిల్. వయస్సు: 20–28 సం॥లు. మంచి జీతం,వసతి+ భోజనం కలదు. ఫోన్: 7095362794. [H-693777]

■ డైరెక్ట్ కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ స్టాఫ్స్ కావలెను. Qly: Any Degree H.No. 5-70-1, నెరెడ్‌మెట్, Hyd. దుర్గాగుడి దగ్గర సంప్ర: 8897252883, 7674825857. [H-693711]

■ నెలకి 20 వేల జీతంతో బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్‌గా జిల్లాల వారీగా చేయగోరు వారు వివరములకు సంప్ర॥ ఫోన్:7396713998 [HA-693929]

### WANTED TEACHERS

■ లుంబినీ విద్యాలయం నందు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులకు టీచర్లు మరియు నర్సరీ టూ 3వ తరగతికి హెల్పింగ్ టీచర్లు కావలెను. ముస్తఫానగర్, ఖమ్మం. 9154402327. [M-855851]

■ Wanted Teachers: 1st to 5th Science E.M., Female & LKG (Mother teacher). New victory talent school, Guttala Bazar, Kmm. 9553997127. [M-855886]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
సాక్షి క్లాసిఫైడ్స్
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
నాలుగు లైన్లకు రూ.: 220/- (Black & White)
అదనపు లైనుకు రూ.: 60/- మాత్రమే
వివరాలకు :
ఖమ్మం : 9010051880
9010299957
9705444182

### గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఖమ్మంలోని ఓ షోరూం వద్ద ఉన్న కార్లు



# కా రు జో

షి'కారు'పై
పెరుగుతున్న క్రేజు..
రెండు జిల్లాల్లో
వినియోగం బాగు

'కారు'చౌక కానప్పటికీ..లక్షల్లో ధర ఉన్నప్పటికీ షి'కారు'కు సై అంటున్నారు. మారిన కాలానికను గుణంగా..ఖరీదైన వాహనాన్ని సొంతం చేసుకుంటున్నారు. మధ్య తరగతి వారు కూడా మొగ్గు చూపుతున్నారు. ఇంటిల్లిపాది బయటకు వెళ్లాలన్నా, దూర ప్రయాణం చేయాలన్నా సౌకర్యంగా వాహనం ఉండాలని భావిస్తుండడంతో వీటి కొనుగోళ్లు పెరుగుతున్నాయి. షోరూంలు వెలుస్తూ, సరికొత్త మోడళ్లు ఊరిస్తూ..బ్యాంక్ లోన్లతో ఆకట్టుకుంటూ రయ్‌రయ్‌నా..దూసుకుపోతున్నాయి.



## బ్యాంకు లోనుతో కొంటున్నా..

బ్యాంకులోను పెట్టి కొత్తగా కారు కొంటున్నా. కారు కావాలనే కోరిక ఎప్పటినుంచో ఉంది. ఇప్పుడు బ్యాంకు రుణాలు కూడా తక్కువ వడ్డీకే ఇస్తున్నారు. దీంతో నా కోరిక నెరవేరబోతోంది. నాలాగే చాలా మంది ఇలా లోన్లద్వారా కొంటున్నారు.

– అనుమోలు నాగిరెడ్డి, రెడ్డిపల్లి, ఖమ్మంరూరల్

ఖమ్మం:

ద్విచక్ర వాహనాలపై మోజు తగ్గించుకుంటున్న వ్యాపారులు, ఉద్యోగులు కార్లపై దృష్టి సారిస్తున్నారు. మధ్య తరగతి వారు కూడా కార్ల కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు కేవలం బడాబాబుల ఇళ్ల ముందుకే పరిమితమైన కార్లు ఇప్పుడు వాడవాడలా దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రజలు సైతం కార్లపై మోజు పెంచుకుంటుండటంతో దరిదాపుగా కార్లు లేని గ్రామాలు కేవలం వేళ్లమీదనే లెక్కపెట్టే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఖమ్మం, కొత్తగూడెం ఆర్టీఏల పరిధిలో రిజిస్ట్రేషన్ అయిన కార్లు 22,513 ఉన్నాయి. ఖమ్మం ఆర్టీఏ పరిధిలో 16,811 కార్లు ఉండగా.. భద్రాద్రి కొత్తగూడెం ఆర్టీఏ పరిధిలో 5,702 కార్లు ఉన్నాయి. ఇతర జిల్లాల నుంచి కొనుగోలు చేసిన కార్లు 5 వేలకు పైగానే ఉన్నాయి.

## లగ్జరీ కార్లూ లభ్యం..

మధ్య తరగతి ప్రజలు సాధారణంగా రూ.5లక్షల నుంచి రూ.10లక్షలలోపు ఖరీదు ఉన్న వాహనాలనే కొనుగోలు చేస్తున్నారు. బెంజ్, హోండా సిటీ, స్కోడా, వోల్వో, వోక్స్‌వ్యాగన్, ఆడి, పార్చునర్ లాంటి కార్లు సైతం ఇప్పుడు ఖమ్మం రోడ్లపైకి వచ్చేశాయి. కారు రేంజ్‌తో వారి హోదా ఆధారపడుతుండడంతో..లగ్జరీ కార్లపై దృష్టి సారిస్తున్నారు. ఖమ్మంలో షోరూంలు సరికొత్త మోడళ్లను విడుదల చేస్తూ ఆకట్టుకుంటున్నాయి.




## రిజిస్ట్రేషన్ల వేగం పెంచాం



ఖమ్మం ఆర్టీఏ కె.హనుమంత్‌రెడ్డి

ఖమ్మం: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్ల కొనుగోలు సంఖ్య గతం కంటే ఇప్పుడు బాగా పెరిగిందని, రిజిస్ట్రేషన్ల వేగం పెంచామని ఖమ్మం ఆర్టీఏ కె.హనుమంత్‌రెడ్డి తెలిపారు. 'సాక్షి' ఆయన్ని పలుకరించగా..పలు విషయాలను చెప్పారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

### నంబర్ చూస్తే చాలు..

రిజిస్ట్రేషన్ కోసం కేవలం చాయిస్ నంబర్, ఇంజన్ నంబర్ చూస్తే సరిపోతుంది. లగ్జరీ కార్లు సైతం ఖమ్మం మార్కెట్‌లోకి ఎక్కువగా వచ్చాయి. ఆర్టీఏ సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించాం.

### దళారులను నమ్మొద్దు..

ఏజెంట్లను, దళారులను ఆశ్రయించి డబ్బును వృథా చేసుకోవద్దు. ఆర్టీఏ వ్యవస్థ పూర్తిగా ఆన్‌లైన్ అయిందని గుర్తించాలి. ప్రతి పని పారదర్శకంగా జరుగుతోంది. అపోహలకు పోయి ఇతరులను ఆశ్రయించొద్దు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు పాటించాలి.

### డ్రైవింగ్ భద్రం..

ఏసీ కారణంగా కొన్నిసార్లు డ్రైవింగ్‌లో నిద్రలోకి జారిపోయే అవకాశముంది. అప్రమత్తంగా ఉండాలి. కార్లు హైస్పీడ్ ఇంజన్లతో వస్తున్నాయి. వేగం నియంత్రించుకోవడం మంచిది. ఖమ్మం – సూర్యాపేట, ఖమ్మం–కొత్తగూడెం రహదారులు రద్దీగా మారాయి. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదమే.

ఖమ్మం ఆర్టీఏ కార్యాలయం



తెలుసుకుందామా..

# కార్లు..రేట్లు



హోండా డబ్ల్యూఆర్‌వీ





## వెటారా బ్రెజా

ధర రూ.7.44 లక్షల నుంచి రూ.9.96 లక్షలు

మోడళ్లు: ఎల్‌డీఐ, ఎల్‌డీఐఓ, వీడీఐ, వీడీఐఓ, జెడ్‌డీఐ, జెడ్‌డీఐ ప్లస్, జెడ్‌డీఐ ప్లస్ డ్యూయల్.

హైవేపై ఎక్స్‌లేటర్ తొక్కకపోయినా 100 కి.మీల స్పీడ్‌తో వెళ్లేందుకు బటన్ ఉంది. బ్రేక్ వేసిన వెంటనే తిరిగి నార్మల్ స్పీడ్‌కు వచ్చేస్తుంది.



## స్విఫ్ట్ డిజైర్

రూ.5.41 లక్షల నుంచి రూ.8.92 లక్షలు

పెట్రోల్ వర్షన్‌లో ఎల్ ఎక్స్‌ఐ, వీఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ ప్లస్, జెడ్‌ఎక్స్‌ఐ ఏఎంటీ, డీజిల్ వర్షన్‌లో ఎల్ డీఐ, వీడీఐ, జెడ్‌డీఐ, జెడ్ డీఐ ప్లస్, వీడీఐ ఏఎంఐ, జెడ్‌డీఐ ఏఎంఐ, జెడ్‌డీఐ ప్లాస్ ఏఎంఐ మోడళ్లు ఉన్నాయి.

### విటారా బ్రెజా, డిజైర్ కొనుగోళ్లు ఎక్కువ..

ప్రస్తుతం మార్కెట్‌లో విటారా బ్రెజా, డిజైర్, వెర్టికా వాహనాలకు డిమాండ్ ఎక్కువ. వివిధ సంస్థల్లో పనిచేసే అధికారులు ఈ వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది ఇంకా ప్రజాదరణ పెరిగింది.

– ఆనంద్‌కుమార్, మేనేజర్, వరుణ్ మోటార్స్, కొత్తగూడెం





## స్విఫ్ట్ ఎర్టిగా

రూ.6.65 లక్షల నుంచి రూ.10.79 లక్షలు


డీజిల్ వర్షన్‌లో ఎల్‌డీఐ, ఎల్‌డీఐఓ, వీడీఐ, జెడ్‌డీఐ, జెడ్‌డీఐ ప్లస్, పెట్రోల్ వెర్షన్‌లో ఎల్ ఎక్స్‌ఐ, ఎల్‌ఎక్స్‌ఐఓ, వీఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ, జెడ్ ఎక్స్‌ఐ ప్లస్ మోడళ్లు ఉన్నాయి.



కారు ప్రత్యేకతలను వివరిస్తున్న దృశ్యం

# ఎం–వాలెట్..డాక్యుమెంట్లు సేఫ్

'యాప్'తో వాహన పత్రాలు అరచేతిలో..



RTA m-Wallet
Govt. Of Telangana Transport Department
తెలంగాణ ప్రభుత్వ రవాణా శాఖ

**కొత్తగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం 'ఎం–వాలెట్' పేరుతో స్మార్ట్ ఫోన్‌లోనే ధ్రువీకరణ పత్రాలు నిక్షిప్తమయ్యేలా సరికొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది. దేశంలోనే తొలిసారి మన రాష్ట్రంలో 'ఎం–వాలెట్' యాప్‌ను రవాణాశాఖ ప్రవేశపెట్టింది. ఇప్పటికే అనేకమంది వినియోగిస్తున్నారు కూడా. ఎం–వాలెట్ ఉంటే వాహనదారులకు ఇక చింత లేనట్లే. అధికారులు తనిఖీలు చేస్తే..తమ స్మార్ట్‌ఫోన్‌లో ఉండే ఎం–వాలెట్ ద్వారా ధ్రువీకరణ పత్రాలను చూపించొచ్చు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ తమ ఫోన్‌లోని 'ప్లే స్టోర్' నుంచి ఎం–వాలెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకున్న అనంతరం యాడ్ న్యూ అనే ఆప్షన్‌ను ఎన్నుకున్న తర్వాత ఆర్‌సీ(రిజిస్ట్రేషన్ కాపీ), డ్రైవింగ్ లైసెన్స్‌ల రెండు ఆప్షన్లు కనిపిస్తాయి. సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలి. అటు తరువాత మీ పత్రాలు ఇక వాలెట్‌లో నమోదైనట్లే. భారీ వాహనాల యజమానులు బండ్ల ఫిటెనెస్ సర్టిఫికెట్లను సైతం ఈ వాలెట్‌లో నమోదు చేసుకోవచ్చు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేసినా..ఇక మొబైల్ ఫోన్‌లోని పత్రాలను చూయించి వెళ్లొచ్చు.

**కొత్తగూడెం:** కొత్త కారు మాదిరే..పాతకార్లక
ఆదరణ ఉంటోంది. లక్షలాది రూపా
వెచ్చించి..కొత్తది కొనడం కంటే..అందులో
అంతకు తక్కువ ధరకు ఇంటిల్లిపాది మెచ
సెకండ్ హ్యాండ్ రూపంలో దొరుకుతు
ప్రచారముంది. కొత్త కారుకు కనీసం రూ.7
హై ఎండ్ లగ్జరీ కార్లు కావాలంటే రూ.1
నుంచి పైకి పెట్టాల్సిందే. మధ్యతరగతి
ఇంత వ్యయాన్ని భరించాలంటే తీరని భార
కార్యాలకు, టూరిస్టు ప్రాంతాలకు వెళ్లి రా





## 'గూడెం'..

**కొత్తగూడెం:** కారు కొనడం ము
ని..మంచిగా డెకరేషన్ చేయిస్తు
ఖర్చుకైనా వెనుకాడటం లేదు. కొ
షన్‌కు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు
గానే వెలుస్తున్నాయి. కొత్తగూడె
ప్రధాన ప్రాంతాల వరకు ఈ కార్ల
రూ.5 లక్షల నుంచి రూ.35 లక్ష
గూడెంలో రూ.35 లక్షల పెట్టుబ
ఒకే చోట ఏర్పాటు చేశారు. కొ
చేసిన వారు సైతం తమ కార్లను
నికి ప్రాధాన్యం ఇస్తున్నారు. రూ.
వరకు డెకరేషన్‌కు కేటాయిస్తున
సౌండ్ సిస్టం, రివర్స్ సీసీ కెమె
బంపర్లు, అలాయ్ వీల్స్, సన్
వంటి సామగ్రిని అమరుస్తారు.
రూ.2వేల నుంచి రూ.50 వేల
వాష్‌కు రూ.300, షాంపూవాష్‌క
చేస్తున్నారు.



కూడా
ాయలను
సగం,
కార్లు
న్నాయనే
లక్షలు,
5 లక్షల
వర్గాలు
మే. శుభ
వాలంటే

## 'సెకండ్ హ్యాండ్'..అయినా ఓకే..!

మధ్యతరగతి వర్గాల వారు సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంల వైపు దృష్టి సారిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. కార్లపై ఆసక్తి గల వారు తమ కార్లను అమ్మడం, మళ్లీ వెంటనే కొత్త మోడళ్లను కొనుగోలు చేస్తుండటంతో మంచి కండీషన్ గల కార్లు అందుబాటులో ఉంటున్నాయి. వీటిలో అధికారులు, డాక్టర్లు వినియోగించి అమ్మే సెకండ్‌హ్యాండ్ వాహనాలకు భారీ డిమాండ్ ఉంటోంది. రూ. లక్ష నుంచి రూ.4 లక్షలు వెచ్చిస్తే.. సెకండ్ హ్యాండ్ కారు వస్తోంది. సుమారు 25 నుంచి 30 శాతం వరకు వాహన కొనుగోలు దారుడు భరిస్తే, ఇతరత్రా మొత్తం కంపెనీలే ఫైనాన్స్ చేస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, మధ్యతరగతి వర్గాలు ఇలాంటి కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి.






## లక్కీ..ఫ్యాన్సీ



**కొత్తగూడెం:** వాహన యజమానులకు లక్కీ, ఫ్యాన్సీ నంబర్లపై ఆసక్తి ఉంటుంది. కొందరైతే..వీటి కోసం అదనంగా డబ్బు వెచ్చించి..కావాల్సిన నంబర్లను సొంతం చేసుకుంటారు. కొన్ని నంబర్లకు వేలం వేసి మరీ అందజేస్తారు. ఫ్యాన్సీ నంబర్ల ద్వారా భారీ ఆదాయం రవాణాశాఖకు చేకూరుతోంది కూడా. ఫ్యాన్సీ నంబర్ల ద్వారా నెలకు సుమారు రూ.2 లక్షల వరకు అదనపు ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. 9999 వంటి నంబర్లు వచ్చినప్పుడు ఈ ఆదాయం రెట్టింపు అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌టీఓ పరిధిలో 9999 నెంబర్‌కు ఓ వాహన యజమాని రూ.2 లక్షలు చెల్లించి వేలంలో పొందారు.

### ఫ్యాన్సీ నంబర్లు ఇలా..

**మొదటి శ్రేణి:** 1, 9, 999, 9999
రూ.50వేలు డీడీతో రిజర్వ్ చేసుకోవాలి.

**రెండో శ్రేణి:** 99, 333, 555, 666, 777, 888, 2222, 3333, 4444, 5555, 6666, 7777, 8888
వీటి కోసం రూ.30 వేలు చెల్లించి రిజర్వ్ చేసుకోవాలి.

**మూడో శ్రేణి:** 123, 222, 369, 444, 657, 786, 1111, 3366, 3456, 4455
రూ.20వేలు చెల్లించి రిజర్వ్ చేసుకోవాలి.





## సూపర్..డెకార్స్

### పారిశ్రామిక ప్రాంతంలో జోరుగా వ్యాపారం

**పాల్వంచ:** పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో ఉద్యోగుల శాతం ఎక్కువే. పట్టణంలో కార్ల వినియోగం పెరగడంతో..వీటి డెకరేషన్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. సుమారు వెయ్యి వరకు వివిధ రకాల కార్లు, ఇన్నోవాలు, బొలేరో, సుమో తదితర వాహనాలు ఉండడంతో..వీటి రిపేర్లు, అందంగా అలంకరించడం కోసం దుకాణాలు వెలిశాయి. కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి తదితర పట్టణాలు, చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కార్లకు మరమ్మతులకు ఇక్కడికి వస్తుంటారు. కార్ డెకార్స్, టింకరింగ్, పెయింటింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, గ్లాస్ వర్క్, డోర్ వర్క్, సీట్ వర్క్, వాటర్ సర్వీసింగ్, స్పేర్‌పార్ట్స్, డీవీడీ ప్లేయర్స్, ఫుల్ మ్యాట్, స్టీరింగ్, సీట్ కవర్స్ తదితర పనులు ఇక్కడ చకచకా సాగుతుంటాయి. 500 మంది వరకు ఈ పనుల్లో ఉపాధి పొందుతున్నారు. డెకార్స్, మెకానిక్ షెడ్లు విస్తరిస్తున్నాయి. ఇక్కడ డెకార్స్ 6, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు 6, టింకరింగ్ షాపులు 6, స్ప్రే పెయింటింగ్ సెంటర్లు 10, మెకానిక్ షాపులు 10, డోర్ రిపేరింగ్ షాపులు 4, ఎలక్ట్రికల్ షాపులు 4 ఉన్నాయి. స్కిల్డ్ వర్కర్లు మస్తుమంది ఉన్నారు.

### వ్యాపారానికి పాల్వంచ అనుకూలం..



కార్ల డెకరేషన్‌కు పాల్వంచ అనువైన పట్టణం. ఖమ్మం తర్వాత ఇక్కడికే మరమ్మతుల కోసం, స్పేర్ పార్ట్స్ కోసం కార్ల యజమానులు వస్తుంటారు. వ్యాపారం కూడా బాగుంటుంది. ముఖ్యంగా స్కిల్డ్ వర్కర్లు ఇక్కడ అనేక మంది దొరుకుతారు.

–బాబు జానీ, హాట్ ట్రాక్ డెకార్స్ యజమాని

## కార్లకు ప్రత్యేకం

...్యం కాదు..అది అందరిలో ప్రత్యేకంగా కనపడాల...ంటారు వినియోగదారులు. ఇందుకోసం ఎంత...త్త కార్లు కొన్న తర్వాత దాని బయట, లోపల డెకరే... కార్ల కొనుగోళ్లు పెరిగేకొద్దీ డెకార్స్ షాపులు అంత...ం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలం వంటి... డెకర్స్ దుకాణాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. ...పెట్టుబడితో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కొత్త...డితో కార్ డెకార్స్‌తో పాటు వాటర్ క్లీనింగ్‌ను సైతం...త్తకార్లతోపాటు సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు... అందంగా తీర్చిదిద్దుకోవడా...20 వేల నుంచి రూ.2 లక్షల...న్నారు. ప్రధానంగా కార్లలో...రా, హారన్లు, సీటు కవర్లు, ...కంట్రోల్ ఫిల్మ్, ఫుల్‌మ్యాట్ ...టిలో కేవలం సౌండ్ సిస్టంకే ...వరకు ఖర్చవుతుంది. ఫోమ్ ... రూ.250ల చొప్పున చార్జ్





### జిల్లా అయ్యాక వ్యాపారం పెరిగింది..

కొత్తగూడెం జిల్లా అయ్యాక మా దగ్గర వ్యాపారం పెరిగింది. అధిక పెట్టుబడితో కార్ల వినియోగదారులకు కావాల్సిన యాక్సరీస్‌ను అందుబాటులోకి తీసు కొచ్చాం. ఆన్‌లైన్ వ్యాపారంతో కొంతమేర నష్టం జరుగుతోంది. నాణ్యతకు వినియోగదారులు ప్రాధాన్యమిస్తే మా వద్ద గ్యారెంటీ సైతం దొరుకుతుంది.

– తహసిన్ అలీ, కారు డెకర్స్ వ్యాపారి, కొత్తగూడెం

## షి'కారు'కు సై..

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెరిగిన అమ్మకాలు

**కొత్తగూడెం:** గతంలో ఉన్నత వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉన్న కార్లు ప్రస్తుతం మధ్యతరగతి వారికి కూడా వినియోగంలోకి వస్తున్నాయి. మారిన కాలానికనుగుణంగా..కార్ల వినియోగంపై మోజు పెరగడం, పలు కంపెనీలు ఫైనాన్స్‌లను అందజేస్తుండడంతో వీటి వినియోగం పెరిగి..మధ్యతరగతి వారికి తీరని కోరికగా ఉన్న షి'కారు' కోరిక నెరవేరుతోంది. గత కొద్ది సంవత్సరాలుగా కార్ల అమ్మకాలు, వాటి రిజిస్ట్రేషన్లు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని రవాణాశాఖ అధికారులు తెలుపుతున్నారు. అధికారుల లెక్కల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్లపై ప్రస్తుతం 41రకాల వాహనాల విభాగాల్లో 88,609 వాహనాలు పరుగెడుతున్నాయి. మోటారు కార్లు 5,699 ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 3,39,181 వాహనాలు ఉండగా వాటిలో 16,807 కార్లు ఉన్నాయి. గతంలో జిల్లాలో అరకొర కార్ల రిజిస్ట్రేషన్లు చోటు చేసుకునేవి. ప్రస్తుతం వీటి సంఖ్య పెరుగుతోందని అధికారులు ప్రకటించారు. కొత్తగూడెం రవాణాశాఖ పరిధిలో నెలకు 50 నుంచి 60 కార్ల రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, భద్రాచలం కార్యాలయ పరిధిలో 30 వరకు జరుగుతున్నట్లు అంచనా.

### ఆటోనగర్ మంజూరు చేయాలి..



పాల్వంచలో డెకార్స్, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు, టింకరింగ్ షాపులు, స్ప్రే పెయింటింగ్ సెంటర్లు, మెకానికల్ షాపులు, డోర్ రిపేరింగ్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు అనేకం ఉన్నాయి. దీని వల్ల కారుకు కావాల్సిన అన్ని పనిముట్లు ఇక్కడ ఉంటాయి.

– శ్రీనివాస్, లక్ష్మీ స్ప్రే పెయింటింగ్ వర్క్, యజమాని



కార్లకు డెకరేషన్ చేసే పలు రకాల వస్తువులు



# సిటీలో జోష్..

## కొత్త మోడళ్లపై మక్కువ మస్తు

### జీఎస్టీతో ధర తగ్గింది..

వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావంతో కార్ల ధరలు తగ్గాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో అత్యధికంగా ఇన్నోవాలు అమ్ముతున్నాం. ఫార్చునర్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. బ్యాంకులు లోన్లు ఇస్తుండడంతో ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

– సత్యనారాయణ, రాధాకృష్ణ టయోటా జీఎం

### అమ్మకాలు పెరిగాయి..

ఖమ్మం మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్ర కార్ల అమ్మకాలు బాగున్నాయి. సామాన్యుల నుంచి ధనవంతుల వరకు వారు పెట్టే ధరను బట్టి కార్లు అందుబాటులో ఉన్నాయి. దీనికితోడు జీఎస్టీతో ధర తగ్గడం వారికి కలిసి వస్తోంది.

–రాజేంద్రప్రసాద్, వీవీసీ గ్రూప్స్ ఎండీ

### 24 గంటల సర్వీస్..

2001 నుంచి ఆటో మొబైల్ రంగంలో ఉన్నాం. హుందయ్ షోరూమ్ ద్వారా కార్ల అమ్మకాలతోపాటు సర్వీస్ కూడా అందిస్తున్నాం. 24గంటలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాం. మంచి సేవలు అందించడమే మా లక్ష్యం.

– కేసా సుభాష్‌చంద్రబోస్, హుందయ్ షోరూం చైర్మన్

### మోడల్ మారితే కొత్తదే..

గత నాలుగు సంవత్సరాల నుంచి నాకు కారు ఉంది. ప్రస్తుతం కొత్త మోడల్ రావడంతో వారం రోజుల క్రితమే కొనుగోలు చేశా. దానికి ఇంటీరియల్ డెకరేషన్ కూడా చేయించా. కొత్త మోడల్ వస్తే..దానిపై ఇంట్రెస్ట్ కలుగుతుంది. అందుకే మార్చా.

– మెంటా రామారావు, ఖమ్మం

### సామాన్యులకు అందుబాటులో..

సామాన్యులకు అందుబాటు ధరల్లో మహీంద్ర మోడళ్లు ఉన్నాయి. ప్రముఖంగా టాటాసుమో కంపెనీలకు ప్రాముఖ్యం ఉంది. బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించి..వినియోగదారులకు సకాలంలో అందిస్తున్నాం. గతంలో కంటే కొనుగోళ్లు పెరిగాయి.

– ఎం.వెంకటేశ్వర్లు, వీవీసీ, వీఆర్ గ్రూపు సీఈఓ

### వ్యాపారం తగ్గింది..

కొన్ని నెలలుగా వ్యాపారం పెద్దగా సాగడం లేదు. గతంలో రోజుకు రూ.10లక్షల వరకు అమ్మకాలు చేసేవాళ్లం. ఇప్పుడు రూ.3.50లక్ష నుంచి రూ.4లక్షల వరకే అమ్ముతున్నాం. ఒక్కో రోజు అసలు బేరాలు ఉండటం లేదు.

– లాలం శివ, ట్రెక్కర్ షోరూమ్ డైరెక్టర్

### డెకరేషన్‌కు ప్రాధాన్యం..

రూ.25వేల నుంచి రూ.3లక్షల వరకు ఇంటీరియల్ డెకరేషన్ చేయించుకుంటున్నారు. రోజుకు మా వద్దకు ఐదారు కార్లు వస్తుంటాయి. సీటు కవర్లు, ఫుల్‌మ్యాటింగ్, సౌండ్ సిస్టమ్, రిమోట్ లాకింగ్ తదితర వాటిని అమర్చుకుంటుంటారు.

–ఎంఏ.అజీమ్, కార్ ఇన్ షోరూమ్ డైరెక్టర్

ఖమ్మంఅర్బన్:

గతంలో కారు కొనుగోలు చేయాలంటే మొత్తం నగదు మన వద్ద ఉంటేనే సాధ్యమయ్యేది. ఇప్పుడు రూపాయిలోపు వడ్డీతో బ్యాంకు రుణాలు అందుబాటులోకి వచ్చాయి. ఫైనాన్స్ సంస్థలు కూడా కారు లోన్లు అందజేస్తున్నాయి. కారు కొనాలనే ఆలోచనతో షోరూంలో సంప్రదిస్తే చాలు..24 గంటల్లోనే ఇంటి ముందు కారు ఉండేలా చేస్తున్నారు. హోదా కోసమే కాకుండా..కుటుంబమంతా ఊరికి వెళ్లాలన్నా, టూర్‌కు తిరగాలన్నా ఇప్పుడు కారు కచ్చితంగా మారింది. వినియోగదారులు ఎక్కువ కావడంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కార్ల షోరూంలు కూడా పెరిగాయి. రెండు జిల్లాల్లో కలిపి 10 వరకు కార్ల షోరూంలు ఉన్నాయి. కొత్తగా వెలుస్తున్నాయి. వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావంతో మార్కెట్‌లో కార్ల ధరలు గతంలో కంటే తగ్గుముఖం పట్టాయి. కంపెనీ, మోడల్, బేసిక్, మిడిల్, టాప్ ఎండ్‌నుబట్టి జీఎస్టీలో రూ.10వేల నుంచి రూ.2లక్షల వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి. కంపెనీలు పోటీపడి ఆఫర్లను ప్రకటిస్తుండటంతో కార్లపై మోజు ఉన్న వారు వీటిని కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు.





### దేవుళ్ల ప్రతిమలు

కారు ముందు వరుసలో డ్యాష్ బోర్డుపై దేవుళ్ల ప్రతిమలు ఏర్పాటుచేస్తారు. ప్రయాణం ప్రారంభించే ముందుకు దేవుళ్లను తలచుకోవాలనుకునే వారు వీటిని అమర్చుకుంటున్నారు. ఇక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఏర్పాటుచేసుకుంటున్నారు. రూ.150 నుంచి రూ.500 వరకు ధరలో ఇవి అందుబాటులో ఉన్నాయి.



### ట్రావెల్ చార్జర్



ప్రతీ వ్యక్తి జీవితంలో ఓ భాగంగా మారిన సెల్ ఫోన్‌కు చార్జింగ్ కూడా అంతే అవసరం. అయితే, ప్రయాణాల్లో ఇబ్బంది పడకుండా ట్రావెల్ చార్జర్ తోడ్పడుతుంది. కారు బ్యాటరీకి అనుసంధానం చేసే ఈ చార్జర్ ద్వారా ఏకకాలంలో నాలుగు ఫోన్లకు చార్జింగ్ చేసుకోవచ్చు. రూ.200 నుంచి రూ.వెయ్యి వరకు ధరలో ఇవి లభిస్తున్నాయి.





### పర్‌ఫ్యూమ్స్


కారులో ప్రయాణించే సమయంలో సువాసనలు వెదజల్లేందుకు ముందు డెక్‌పై పర్‌ఫ్యూమ్ బాటిళ్లు ఏర్పాటుచేస్తారు. చిన్న బాటిల్‌లో గంధం, గులాబీ, మల్లె తదితర ఫ్లేవర్లలో లభిస్తున్నాయి. మూడు నెలలపాటు పనిచేసే వీటి ధర రూ.100 నుంచి రూ.500 వరకు ఉంది.

### సులభ వాయిదా పద్ధతులు

మధ్యతరగతి ప్రజలు కారును కొనడం ఇంతకుముందు కలగా ఉండేది. ప్రస్తుతం వారు తమ షి‘కారు’కలను నెరవేర్చుకోవడం సులువే. గతంలో కేవలం హైదరాబాద్‌తో పాటు కొన్ని ప్రముఖ పట్టణాలకే పరిమితమయిన కార్ల షోరూంలు ప్రస్తుతం చిన్నపట్టణాలకు సైతం విస్తరించాయి. నిర్వాహకులు వినియోగదారులకు ఇష్టమైన మోడళ్లను అందుబాటులో ఉంచుతున్నారు. నెల నెలా చెల్లించేలా సులభవాయిదాలు అందిస్తున్నారు. ముఖ్యంగా మెయింటెనెన్స్ ఖర్చు తక్కువగా ఉండి, మైలేజీ ఎక్కువగా ఇచ్చే కార్లను కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. దీనికి అనుగుణంగా ఆయా రేంజ్‌కు తగిన విధంగా కంపెనీలు కార్లను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నాయి.



## దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| E | T | I | C | H | D | A | B |
| A | L | S | A | T | O | R | I |
| B | E | E | T | I | G | E | R |
| H | S | A | P | T | L | M | A |
| D | O | L | I | H | O | C | B |
| U | F | R | G | U | A | R | B |
| C | L | O | S | M | S | N | I |
| K | U | E | N | E | P | I | T |




## కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.


## నాన్నా చెప్పవా?

### సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



**భూ**గోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ష్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరివూణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్లకన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



## వింత



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి





## మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






## గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

## అంకెలు కలపండి.. రంగులు వేయండి



## వెండితెర



తెలుగు:
నిన్నుకోరి : మహేశ్వరి, ఎ/సి, డీటీ ఎస్ (కొత్తగూడెం), శమం తకమణి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). ఫిదా: దుర్గా, ఎ/సి, డిటిఎస్ (కొత్తగూడెం), జయ జానకి నాయక: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), డీజే: శ్రీపూర్ణ (కొత్తగూడెం), నేనే రాజు నేనే మంత్రి: వేణుగోపాల్ (పాల్వంచ), లై: శాంతి, (పాల్వంచ), దండుపాల్యం-2: పరమేశ్వరి (కొత్తగూడెం)



## చిత్తడిమయం


జూలూరుపాడు: రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు జూలూరుపాడు మండలంలో అంతర్గత రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. నడవడానికి కూడా వీలులేని దుస్థితిలో ఉన్నాయి.

## సీఎం కేసీఆర్‌కు అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే జలగం హర్షం

సాక్షి, కొత్తగూడెం: భారత ఆహార వ్యవసాయ మండలి ప్రతిష్టాత్మకమైన అగ్రికల్చర్ లీడర్‌షిప్–2017 అవార్డును సీఎం కేసీఆర్‌ను వరించడంపట్ల ఎమ్మెల్యే జలగం వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలోని కోట్లాది మంది రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ అమలుచేస్తున్న కార్యక్రమాలకు ఈ అవార్డుతో గుర్తింపు లభించినట్లయిందని అభిప్రాయపడ్డారు. కొత్తగూడెం నియోజకవర్గ రైతులకు మేలు జరిగే విధంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణం, సింగభూపాలెం చెరువు పునరుద్ధరణ, కృషి విజ్ఞాన కేంద్రం మంజూరు చేశారని కొనియాడారు.

## రాంబాబుకు జాతీయస్థాయి యోగా వలంటరీ ధ్రువీకరణ పత్రం

పాల్వంచరూరల్: పాల్వంచకు చెందిన శ్రీరామ్స్ పతంజలి యోగాఅకాడమీ శిక్షకుడు యోగారత్న అవార్డు గ్రహీత రాంబాబుకు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి వలంటరీ సర్టిఫికేట్ అందజేశారు. శనివారం రాంబాబు ఈ విషయాన్ని శనివారం విలేకరులకు తెలిపారు.



## 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల గ్రామం నుంచి చంద్రుగొండ మండలం వైపు అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీస్‌లు శనివారం పట్టుకొని, ఆటోని సీజ్ చేసి సంఘటన చోటు చేసుకుంది.

## శేషగిరినగర్‌లో చోరీ

కొత్తగూడెంక్రైం: లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ పంచాయతీ శేషగిరినగర్ కాలనీలో సింగరేణి కార్మికుడు భూక్య శంకర్ ఇంట్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. సాయంత్రం శంకర్ విధులకు వెళ్లగా.. భార్య సువాలి, కూతురు సునీతకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన గుర్తుతెలియని ఇంట్లో చొరబడి చోరీ చేశారు. టీవీ, గ్యాస్ సిలెండర్‌ను అపహరించుకెళ్లారు.

## జాతీయ అన్వేషిక సైన్స్ టాలెంట్ టెస్ట్

పాల్వంచరూరల్: నవభారత్ ఆడిటోరియంలో శనివారం జాతీయ అన్వేషిక సైన్స్ టాలెంట్ టెస్టును విద్యార్థులకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు మాట్లాడారు. సాంకేతిక రంగంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందడానికి నేటి విద్యార్థులు భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా మారాలన్నారు. నాగరాజశేఖర్ రెడ్డి, నవభారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.వి. ఎస్.రెడ్డి సైదులు, శివరామకృష్ణ, గణపతి,సుధ,సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన వనమా

పాల్వంచరూరల్: కేటీపీఎస్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా పర్మినెంట్ కాలేదని ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బొల్లోరిగూడెంలోని కేశబోయిన నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను మాజీమంత్రి వనమావెంకటేశ్వరరావు శనివారం పరామర్శించారు. సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు, సత్తనపల్లి వెంకన్న, కేశబోయినకోటేశ్వరరావు,మల్లయ్య తదితరులు సంతాపం తెలిపారు.

# ఇష్టంతో చదువుకోవాలి: జేసీ



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న జేసీ రాంకిషన్

కొత్తగూడెంఅర్బన్: విద్యార్థులు కష్టంతో కాకుండా.. ఇష్టంతో చదువుకోవాలని, అప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని మేదరబస్తీలోగల హైస్కూల్‌లో విద్యార్థులకు రుబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ వృత్తిలో శిక్షణ పొందినవారై ఉంటారని, అందుకే అర్థమయ్యేవిధంగా పాఠాలు బోధిస్తారన్నారు. ప్రతీ ఒక్కరికి లక్ష్యం ఉంటుందని, దాన్ని చేరుకోవడం కోసం శ్రమించాలన్నారు. 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదయాల్, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలో జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్ డిపో నుంచి పోస్టాఫీసు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.
అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం స్నేహలత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు అందజేశారు. కార్యక్రమంలో మైలవరపు రామకృష్ణ, షరీఫ్, వెంకటపతిరాజు, చావా పాపారావు, పాల్గొన్నారు.
కొత్తగూడెంలో రూరల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మైలవరపు రామకృష్ణ, ముత్యాల రాజేష్, దామర్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.
జూలూరుపాడు: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అనమళ్ల భద్రయ్య, పీహెచ్‌సీ వైద్యులు శ్రీధర్, కోశాధికారి ఓగిరాల దుర్గారావు, నాయకులు గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.
పాల్వంచరూరల్: ప్రపంచ ఫొటో గ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పట్టణంలో ఫొటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. పి.అప్పారావు, కార్యదర్శి ఇంజమూరి వీరభద్రం, వెంకటపతిరాజు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

జూలూరుపాడు: ఆదర్శ లయన్స్ క్లబ్ ఆఫ్ వీఎం బంజర ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఖమ్మం మమత జనరల్ హాస్పటల్‌కు చెందిన వైద్యనిపుణులు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరిని శస్త్రచికిత్సలకోసం మమత జనరల్ ఆసుపత్రికి రిఫెర్ చేశారు.
కార్యక్రమంలో ఆదర్శ లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ నరసింహారెడ్డి, జన్నారెడ్డి విజయ, గంధం దుర్గయ్య పాల్గొన్నారు.

## 'ఆయిల్ పామ్ సాగు లాభసాటి'

జూలూరుపాడు ఉద్యానవన శాఖ అధికారి కె.సందీప్
జూలూరుపాడు: ఆయిల్ పామ్ సాగు లాభసాటిగా ఉంటుందని జూలూరుపాడు ఉద్యానవన శాఖ అధికారి కె.సందీప్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయిల్ పామ్ సాగు, పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు, ఈజీఎస్, సెర్ప్, ఉద్యానవనశాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపీపీ మూడు చిట్టిబాబు, డీఆర్‌డీఏ వనసేవక్ రత్నం, తహసీల్దార్ జక్కని స్వర్ణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.భారతి, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఈసీ బాజీ, టీఏలు సుహాసని, నాగమణి పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎంఆర్ వ్యాక్సినేషన్

జూలూరుపాడు: జూలూరుపాడు పీహెచ్‌సీతోపాటు, కేజీబీవీ, పడమటనర్సాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, వశిష్ట విద్యాలయం, అన్నారుపాడు, భీమ్లాతండా, రాంపురం తండా, కాకర్ల హరిజనవాడకాలనీ పాఠశాలల్లోని ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత, సీహెచ్‌ఓ పాపయ్య, హెల్త్‌సూపర్‌వైజర్లు అనంతరాములు, సుభద్రమ్మ పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధులను దూరం చేయండి

కొత్తగూడెంఅర్బన్: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను దూరం చేసుకోవచ్చని జ్ఞాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ అన్నారు. శనివారం జ్ఞాన స్కూల్‌లో మీజెల్స్, రుబెల్లా వ్యాక్సిన్లను వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడారు. సుజాతనగర్ పీహెచ్‌సీ వైద్యులు సువర్ణ, సూపరింటెండెంట్ శ్యామల, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి తండాలో..



వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

కొత్తగూడెంరూరల్: చుంచుపల్లి పంచాయతీ చుంచుపల్లి తండాలో తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని సర్పంచ్ బానోతు లక్ష్మీ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవింద్, ఈవో అరుణ్‌గౌడ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.
సుజాతనగర్: స్థానిక మెడికల్ ఆఫీసర్ కె.సువర్ణ ఆధ్వర్యంలో వేపలగడ్డ మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.
బీసీ హాస్టల్ ప్రిన్సిపాల్ మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, హెల్త్‌సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్, హెల్త్‌అసిస్టెంట్ నాగమణి పాల్గొన్నారు.

# లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

## మాదిరి ప్రశ్నలు

**1.** రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

**2.** ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

**3.** బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

**4.** 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

**5.** విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

**6.** కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

**7.** 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

**8.** 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

**9.** ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బదౌనీ
4) ఖాఫీఖాన్

**10.** గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

**11.** అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

**12.** కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం – శార్ఙదేవుడు
2) మాన్‌సింగ్ – మనకుతుబల
3) మానన కవి – రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

**13.** కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

**14.** 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

**15.** అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) తుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

**16.** భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

**17.** 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

**18.** రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

**19.** 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

**20.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

**21.** 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

**22.** 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

**23.** పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యుకస్ నికేటర్

**24.** పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

**25.** జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

**26.** ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు



## జనరల్ స్టడీస్
### ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

**27.** భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

**28.** శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాదముని

**29.** కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా – నాదస్వరం
3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

**30.** 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

**31.** 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

**32.** 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

**33.** 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

**34.** 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

**35.** కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

**36.** గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

**37.** కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా – విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

**38.** పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

**39.** 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

**40.** 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

**41.** 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

**42.** కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

**43.** ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

**44.** లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

**45.** సరైన జత ఏది?
1) బైశాఖి – పంజాబ్
2) ఓనం – కేరళ
3) దాండియారాస్ – గుజరాత్
4) పైవన్నీ సరైనవే

**46.** సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

**47.** 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

**48.** 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

**49.** 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

**50.** అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమట్ 2) చరమ
3) దద్రీక 4) అధివస

**51.** డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

**52.** వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

**53.** జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

**54.** భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇట్నీషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

**55.** 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో ..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్థూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

**56.** పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్టుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

**57.** ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

**58.** అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

**59.** కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

**60.** ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
1) చిదంబర స్టేడియం
2) చినస్వామి స్టేడియం
3) వాంఖేడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 1 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 4 | 12) 4 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 2 | 17) 3 | 18) 1 | 19) 2 | 20) 4 |
| 21) 3 | 22) 1 | 23) 4 | 24) 2 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 2 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 4 | 40) 2 |
| 41) 2 | 42) 1 | 43) 3 | 44) 4 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 3 |
| 51) 4 | 52) 1 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 4 | 57) 4 | 58) 2 | 59) 4 | 60) 4 |

# At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

## Model Questions

*Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?*

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18
   d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25
   d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728
   c) 16728 d) 14728
   e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12
   d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620
   d) 590 e) 420

*Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.*

**Production of kid's garments by six major Companies (in tonnes)**

| Month/ Companies | A | B | C | D | E | F |
|---|---|---|---|---|---|---|
| Jan | 169 | 140 | 120 | 310 | 180 | 137 |
| Feb | 177 | 140 | 122 | 318 | 179 | 162 |
| Mar | 188 | 135 | 130 | 320 | 160 | 173 |
| April | 187 | 146 | 130 | 326 | 167 | 180 |
| May | 185 | 145 | 128 | 327 | 150 | 178 |


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March
   c) April d) January
   e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D
   d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March






   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these
9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three
   c) Two d) Four
   e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
   a) 8 % b) 10%
   c) 15% d) 18%
   e) None of these

*Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.*




11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
   a) 2005 b) 2006
   c) 2008 d) 2009
   e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
   a) 150% b) 250%
   c) 450% d) 350%
   e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
   a) 32% b) 37%
   c) 42% d) 46%
   e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
   a) 400 b) 1600
   c) 1800 d) 900
   e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
   a) 7 : 8 b) 8 : 5
   c) 5 : 8 d) 7 : 9
   e) None of these

*Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.*


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.


16. What is the number of students who like only milk?
   a) 204 b) 180 c) 193
   d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
   a) 5 b) 8 c) 13
   d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
   a) 221 b) 223 c) 227
   d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
   a) 455 b) 465
   c) 475 d) 485
   e) 500
20. What is the number of students who like at least two drinks?
   a) 232 b) 234
   c) 236 d) 238
   e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
   a) 8.30 a.m. b) 8.30 p.m.
   c) 10.20 a.m. d) 10.20 p.m.
   e) None of these



## Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   $3 + 340 = ?^3$
   $343 = ?^3$
   $? = 7$ **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   $324 \times 6 + 1849 \times 7.5 = ?$
   $? = 15811 \cong 15810$ **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   $\therefore ? = 8 - 5 \Rightarrow 3$ **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   $? = 507 \cong 505$ **Ans: b**
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
   = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. Required % $= \frac{180-160}{180} \times 100\%$
   = 11.11% **Ans: e**
11. In 2005,
   Difference = 250 – 200 = 50
   In 2006,
   Difference = 250 – 150 = 100
   In 2007,
   Difference = 400 – 100 = 300
   In 2008,
   Difference = 350 – 200 = 150
   In 2009,
   Difference = 400 – 300 = 100
   In 2010,
   Difference = 500 – 250 = 250 **Ans: c**
12. Req.% $= \frac{350-100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. Req.% $= \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
   $\cong 32\%$ **Ans: a**
14. Required average
   $= \frac{200+250+100+350+400+500}{6}$
   $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
   7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
   Total students ⇒ 100%
   $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




   No. of students who only like milk = 191 **Ans: d**
17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21. 


   Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
   ∴ Remaining distance = 30 km
   time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
   = 20 min
   ∴ They meet at 10:20 a.m. **Ans: c**

# సింగరేణికి వానదెబ్బ


కేఓసీలో డంపింగ్ యార్డు సమీపంలో నిలిపివేసిన డంపర్లు...


జీకేఓసీలో చేరిన వర్షం నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా బయటికి తీస్తున్న సిబ్బంది

**ఆరు రోజుల్లో 1.82లక్షల టన్నుల ఉత్పత్తికి అంతరాయం**

**నిలిచిపోయిన 10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు**

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెంజిల్లా): సింగరేణి వ్యాప్తంగా వరుణదేవుడు విజృంభిస్తున్నాడు. గనుల్లోకి భారీగా వర్షపు నీరు నిలిచింది. క్వారీలోని హాల్‌రోడ్లన్నీ బురదమయంగా మారాయి. అధికారులు సిబ్బందితో రోడ్లను చదును చేయిస్తున్నారు. క్వారీల్లో చేరిన నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా బయటికి తీస్తున్నారు. ఆరు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 1.82లక్షల టన్నుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. సింగరేణి వ్యాప్తంగా 30 భూగర్భగనులు, 16 ఓపెన్‌కాస్టులు ఉన్నాయి. అయితే ఈనెల 14వ తేదీనుంచి శనివారం వరకు వర్షం కారణంగా 1,82,069 టన్నుల ఉత్పత్తికి అంతరాయం వాటిల్లింది. ఆరు రోజుల్లో 9.30 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉండగా.. 7, 48, 031 టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. సింగరేణికి సుమారు రూ. 45.51 కోట్ల నష్టం వాటిల్లినట్లు సింగరేణి గణాంకాలు చెబుతున్నాయి. అలాగే గత ఆరు రోజుల్లో దాదాపు 14 లక్షల క్యుబిక్ మీటర్ల ఓబీ పనులు స్తంభించిపోయాయి. దీంతో ఓసీల్లోని హాల్‌రోడ్లన్నీ బురదమయంగా మారాయి. అంతేకాకుండా ఆర్‌సీహెచ్‌పీల్లో లారీలు ఎక్కడి వక్కడే నిలిచిపోయాయి.

**కొత్తగూడెం రీజియన్‌లో నిలిచిపోయిన 30వేల టన్నుల ఉత్పత్తి**

కొత్తగూడెం రీజియన్ పరిధిలోని ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో శనివారం తెల్లవారు జామునుంచి కురుస్తున్న వర్షం కారణంగా 30 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలోని జేవీఆర్‌ఓసీలో 13వేల టన్నులకు గాను.. 4 వేల టన్నులను మాత్రమే ఉత్పత్తి చేశారు. కొత్తగూడెంలోని 7,500 టన్నుల ఉత్పత్తికి 2,500 టన్నులను మాత్రమే వెలికితీశారు.

మణుగూరులో 16వేల టన్నులకు గాను కేవలం 6 వేల టన్నుల బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేశారు. ఇల్లెందు ఏరియాలో 15 టన్నుల ఉత్పత్తికి 9 వేల టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది. జేవీఆర్‌ఓసీలో రోజువారీగా జరగాల్సిన 60 వేల క్యుబిక్ మీటర్ల ఓబీకి 10 వేల క్యుబిక్ మీటర్ల పనులు మాత్రమే చేశారు. ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెంలో 50వేల క్యూబిక్ మీటర్ల చొప్పున ఓబీ పనులు జరగాల్సి ఉండగా.. 10వేల చొప్పున మాత్రమే వెలికితీశారు.

# 21 శాతం పెరిగిన వేతనాలు

- మరో నాలుగు శాతం కోల్‌ఫీల్డ్ అలవెన్స్
- రాంచీ జేబీసీసీఐ సమావేశంలో కుదిరిన ఒప్పందం

గోదావరిఖని (పెద్దపల్లిజిల్లా): దేశవ్యాప్తంగా కోల్‌ఇండియాలోని ఎనిమిది సబ్సిడరీ సంస్థలతో పాటు సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సుమారు 3.50 లక్షల మంది కార్మికుల వేతనాల పెరుగుదలకు సంబంధించిన 10వ వేజ్ బోర్డు కొలిక్కి వచ్చింది. ప్రస్తుతం కార్మికుల బేసిక్ వేతనం, డీఏ, వీడీఏపై మినిమమ్ గ్యారంటీ బెనిఫిట్ (ఎంజీబీ)ను 21 శాతం పెంచుతూ గురు, శుక్ర, శనివారాల్లో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన జేబీసీసీఐ సమావేశంలో కార్మిక సంఘాలు, పరిశ్రమల యాజమాన్యాల మధ్య ఒప్పందం జరిగింది. దీనితో పాటు స్పెషల్ అలవెన్స్ (కోల్‌ఫీల్డ్స్ అలవెన్స్)ను మరో నాలుగు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో తొమ్మిదవ వేతన ఒప్పందంలో ఒకటో క్యాటగిరి కార్మికుడు ఎంజీబీ కింద రూ.3,519 పొందితే.. 10వ వేజ్ బోర్డులో అదే కేటగిరి కార్మికుడు రూ.5,148 పొందుతాడు. అంటే ఒక్కో కార్మికుడికి రూ.తొమ్మిది వేల నుంచి రూ.15 వేల వరకు లబ్ధి చేకూరనున్నది. ఇదిలా ఉండగా.. ఇతర అలవెన్స్‌లపై చర్చ కొనసాగగా...వాటి వివరాలను తదుపరి జరిగే జేబీసీసీఐ సమావేశంలో వెల్లడించి పూర్తిస్థాయి ఒప్పందం చేసుకోనున్నారు. ఈ చర్చల్లో సింగరేణి నుంచి డైరెక్టర్ (పా) పవిత్రన్‌కుమార్, పర్సనల్ జీఎం ఆనందరావు, డీజీఎం అనిల్‌కుమార్, కార్మిక సంఘాల నుంచి వేజ్‌బోర్డు సభ్యులు మంద నర్సింహారావు (సీఐటీయూ), వి.సీతారామయ్య (ఏఐటీయూసీ), రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్), లట్టి జగన్‌మోహన్ (బీఎంఎస్) పాల్గొన్నారు.

**కార్మికులకు అన్యాయం చేసిన జాతీయ సంఘాలు: టీబీజీకేఎస్**

దేశవ్యాప్త కార్మికులతో పాటు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు జాతీయ కార్మిక సంఘాలు 50 శాతం వేతనాలు పెంచేలా చేస్తామని చెప్పి 21 శాతానికే పరిమితమై వారికి అన్యాయం చేశాయని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చర్చల నేపథ్యంలో గతంలో ఉన్న 25 శాతం కంటే ఎక్కువగా, కనీసంగా 29 శాతం వేతనాలను పెంచుతామని ప్రకటించి ఆ సంఘాలు చతికిలపడ్డాయన్నారు.

# కార్మికుల ఆర్థికసాయం

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెంజిల్లా): కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకే–5బీలో బదిలీవర్కర్‌గా పనిచేస్తున్న బోది రామకృష్ణ అనే కార్మికుడు ఇటీవల ఆనారోగ్యంతో మృతిచెందారు. అతడి కుటుంబానికి గని అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికుల వద్దనుంచి వసూలు చేసిన రూ.లక్ష చెక్కును శనివారం గని మేనేజర్ శ్రీనాథ్ రామకృష్ణ సోదరుడికి అందజేశారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మనోజ్‌కుమార్,సంక్షేమాధికారి అనిల్‌కుమార్, పిట్ ఇంజనీర్ రాజబాబు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సంగం చందర్, చిలకరాజయ్య, గడప రాజయ్య, ఖాజాహబీబ్ ఉద్దీన్, వివిధ కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.


రామకృష్ణ సోదరుడికి చెక్కును అందజేస్తున్న మేనేజర్ శ్రీనాథ్

# మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

**సింగరేణి సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్**


మాట్లాడుతున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

మందమర్రి(మంచిర్యాలజిల్లా): బొగ్గు గని కార్మికులకు మెరుగైన సేవలను అందించాలన్నదే సంస్థ ఉద్దేశమని సింగరేణి సూపర్‌బజార్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. ఇందులో భాగంగానే సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్‌బజార్లను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో ఆధునికీకరిస్తున్న మందమర్రి సూపర్‌బజార్‌ను శని వారం ఆయన సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. నేడు మార్కెట్లన్నీ కల్తీ అవుతున్నందున సూపర్‌బజార్ల ద్వారా నాణ్యమైనవి అందిస్తామని తెలిపారు. మందమర్రిలోని సూపర్‌బజార్ ఆధునికీకరణకు ఏరియా జీఎం రాఘవులు ఎంతో చొరవ చూపారని చెప్పారు. నిత్యావసర సరుకులతోపాటు గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తదితర హోంనీడ్స్ అందిస్తామన్నారు. సింగరేణి గ్యాస్ పొందుతున్న ప్రతి కార్మికుడు సూపర్‌బజార్‌లో నాణ్యమైన నిత్యావసర సరుకులు కొనుగోలు చేయాలని శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ పువ్వాల శ్రీరాములు, సిబ్బంది కె.శంకరయ్య పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లిజిల్లా): సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి(టీయూబీఈఎస్) కేంద్ర కమిటీ అధ్యక్షుడు కామని రాజేశం డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం పి.కొండయ్యకు శనివారం కూడిన వినతిపత్రాన్ని స్థానిక జీఎం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రాజేశం మా ట్లాడుతూ.. సింగరేణి పరిశ్రమలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి 14 నెలలు కావస్తున్నా యాజమాన్యం ఎందుకు ఆలస్యం చేస్తోందని ప్రశ్నించారు. సభ్యత్వాలను నిలు ఫుదల చేయాలని కోరారు. సింగరేణి మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న 600 మంది కా ర్మికులకు పరీక్షలు నిర్వహించి అన్‌ఫిట్, ఫిట్ అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు బత్తుల శంకర్, కన్నం రాజమొగిలి, పరంకు శంశ్రీనివాసచారి పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్

మణుగూరురూరల్(భద్రాద్రికొత్తగూడెంజిల్లా): మణుగూరు ఏరియా సింగరేణి పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఏరియా ఎస్వోటూ సీజీఎం కె.నారాయణ పాల్గొని ప్రసంగించారు. ఒక వ్యాక్సిన్‌తో రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునన్నారు. అందుకు వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ సీతారామ్, హెచ్ఎం జి.స్వరూపరాణి, ఖమ్మం ఎన్‌సీసీ అధికారి హవల్దార్ పటోలే కాశీనాథ్, ఎన్‌సీసీ అధికారి ఎం.కృష్ణబాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

# ‘లాట్’ షోరూం ప్రారంభం



## హాజరైన ‘డీజే’ ఫేం పూజాహెగ్డే -ఖమ్మంలో రెండో స్టోర్

ఖమ్మంకల్చరల్: ‘లాట్ అంటే స్మార్ట్.. స్మార్ట్ అంటే లాట్’ అని ‘డీజే’ ఫేం పూజాహెగ్దే అన్నారు. శనివారం నగరంలోని స్టేషన్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన రెండో లాట్ షోరూంను ఆమె రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నగరంలో ఈ షోరూం రెండోదని, మొత్తంగా 128వదని తెలిపారు. దక్షిణ భారతదేశపు మొబైల్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యంలో లాట్ సంచలనం సృష్టించిందని పేర్కొన్నారు. సంస్థ ప్రారంభోత్సవంతోపాటు ఐదో వార్షికోత్సవం సందర్భంగా పలు రకాల ఆఫర్స్ ఇస్తోందని దీనిని వినియోగాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లాట్ సంస్థ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. తొలుత షోరూంను ప్రారంభించి మాట్లాడిన అనంతరం పూజాహెగ్దే హాయ్ ఖమ్మం అంటూ బయటకు వచ్చి పలువురు అభిమానులతో సెల్ఫీలు దిగారు. ‘నాకు ఖమ్మం చాలా నచ్చింది. అంతకంటే ఖమ్మం ప్రజలు ఇంకా ఇంకా చాలా నచ్చారు’ అని ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చారు. ‘సారీ కొంచెం లేట్ అయ్యింది. ఈసారి వచ్చేటప్పుడు టైంకు వస్తాను. బైబై’ అని వెళ్లిపోయారు.



జ్యోతిప్రజ్వలన చేస్తున్న పూజాహెగ్దే



మాట్లాడుతున్న పూజాహెగ్దే



రిబ్బన్ కట్‌చేస్తున్న పూజాహెగ్దే

# జలసిరులు

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని పలు వాగులు, చెరువులు, కుంటలు నిండి పొంగి పొర్లుతున్నాయి. పలు చోట్ల వాగులు పొంగడంతో ఏజెన్సీ గ్రామాల ప్రజల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



పినపాక : మల్లన్నవాగు నుంచి ద్విచక్ర వాహనాన్ని దాటిస్తున్న దృశ్యం



పినపాక : అలుగుపోస్తున్న గుండాల ఊరచెర్వు







పాల్వంచ: నిండిన కిన్నెరసాని రిజర్వాయర్ (ఇన్‌సెట్) నీటిమట్టం



అశ్వారావుపేట: పెద్దవాగు ప్రాజెక్ట్ గేటు నుంచి విడుదలవుతున్న వరద నీరు





పినపాక : అమ్మఒడి వాహనాన్ని మల్లన్న వాగు దాటిస్తున్న దశ్యం



ఇల్లెందు: జమ్మికుంటలో నిండిన చెర్వు

## జాతీయ స్థాయి షాట్‌పుట్ పోటీలకు కార్తీక్ ఎంపిక

పాల్వంచరూరల్: రాష్ట్ర స్థాయి అథ్లేటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన పాల్వంచ విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. స్థానిక ఎన్‌ఎండీసీ క్యాంపస్‌లోని న్యూఇందిర ప్రియదర్శని స్కూల్లో 9వ తరగతి చదువుతున్న బి.కార్తీక్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లేటిక్స్ పోటీల్లో అండర్ 14 విభాగంలో పాల్గొని ప్రథమ స్థానంలో విజయం సాధించడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.





దమ్మపేట మండలం మందలపల్లి పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీకు వెళ్లే రోడ్డుకు ఇరువైపుల డ్రైయిన్లు లేకపోవడంతో మురుగునీరు రోడ్డు పైకి చేరుతోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. తక్షణమే మురుగుపారేందుకు పైపు ఏర్పాటు చేయాలి.



సిరిపురపు శ్రీనివాస్, ప్రకాష్‌నగర్, దమ్మపేట

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

# వానజోరు..

## నిండిన చెరువులు ● పొంగిన వాగులు



కుడుములపాడు వద్ద ప్రవహిస్తున్న పెదవాగు

**అశ్వారావుపేటరూరల్:** రెండు రోజులుగా కురుస్తున్న జోరు వర్షంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. వాగులు పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోగా, నాట్లు వేసిన నారుమడుల్లోకి భారీగా వరదనీరు ముంచెత్తింది. పలు చోట్ల ఉన్న సాగునీటి చెరువులు నిండుకోగా అలుగులు పారుతున్నాయి. మండల పరిధిలోని పెద వాగు, చిన్న వాగులు ఉధృతంగా పారుతుండగా ఆయా గ్రామాలకు తెల్లవారుజాము నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. వరి మడుల్లోకి భారీగా వరదనీరు చేరడంతో నీట మునిగిపోయాయి. ఊట్లపల్లి వద్దగల వెంకమ్మ చెరువు, వినాయకపురం, అనంతారం, పండువారిగూడెం, నారాయణపురం, గుమ్మడవల్లి, నందిపాడు, మామిళ్లవారిగూడెం, తిరుమలకుంట చెరువులు అలుగు పారుతున్నాయి. ఈ వర్షంతో పంటలకు మేలు చేకూరుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



దమ్మపేట: మల్లెపూల వాగులో ప్రవహిస్తున్న వరదనీరు

## చంద్రుగొండలో సాధారణ వర్షపాతం

**చంద్రుగొండ:** ఈ ఏడాది మండలంలో వర్షాపాతం ఇప్పటి వరకు సాధారణంగానే నమోదైంది. అధికారిక లెక్కల ప్రకారం జూన్, జులై, ఆగస్టు మాసాల్లో పడాల్సిన వర్షాపాతం కంటే తక్కువగా పడింది. ప్రాజెక్టులు, వనరుల్లోనే నీటి చేరిక అంతంత మాత్రంగానే ఉంది. భూగర్భజలాలు అంతగా పెరగ లేదని సంబంధిత శాఖ అధికారులు లెక్కలు చెప్తున్నారు. ప్రస్తుతం తుఫాను ప్రభావం ఉన్నప్పటికి చిరుజల్లులే పడుతున్నాయి.

### వర్షాపాతం వివరాలు

| నెల | పడాల్సింది | నమోదైంది |
|---|---|---|
| జూన్ | 120 మి.మీ | 195.6 |
| జులై | 278 | 213.0 |
| ఆగస్టులో | 297 | 158.2 |



అనంతారం వద్ద చప్టా పైనుంచి ఉధృతంగా పారుతున్న వాగు



నందిపాడు వద్ద నారుమడుల్లోకి చేరిన వరదనీరు

## న్యూస్‌బాక్స్

### కూరగాయాల సాగుపై దృష్టి పెట్టాలి

**అశ్వారావుపేటరూరల్:** రైతులు కూరగాయాల సాగుపై దృష్టి సారించాలని అశ్వారావుపేట క్లస్టర్ స్థాయి ఉద్యాన అధికారి వలపర్ల ఉదయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని మారుతీనగర్, అల్లిగూడెం, పాత అల్లిగూడెం, పాత నారంవారిగూడెం, బీమునిగూడెం, మొద్దులగూడెంలో ఆయన శనివారం పర్యటించి కూరగాయాల తోటలను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తోటలకు వివిధ రకాల తెగుళ్లు సోకే ప్రమాదం ఉంటుందని, రైతులు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు పాటించాలన్నారు. నివారణ చర్యలు చేపట్టకపోతే పంట నష్టపోవాల్సి ఉంటుందని అన్నారు.

### పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన

**దమ్మపేట:** మండల పరిధిలోని జగ్గారం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ పట్వారీగూడెం సర్కిల్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి మూడు నెలలకొకసారి పిల్లల అభివృద్ధిని పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జగ్గారం సర్పంచ్ ఊకే సుశీల, అంగన్‌వాడి కార్యకర్తలు నూర్జాహాన్ బేగం, వెంకటమ్మ, రామతులసి తదితరులు పాల్గొన్నారు.



పరిశీలన పత్రాలతో చిన్నారులు, తల్లిదండ్రులు

## చెరువులకు జలకళ

**దమ్మపేట:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి జలకళను సంతరించుకుంటున్నాయి. భూగర్భ జలాల స్థాయి పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం రైతులకు వరంలా మారింది. ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉం దని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**మల్లెపూల వాగుకు పోటెత్తిన వరద**

రెండు రోజులుగా ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండల పరిధిలోని మల్లెపూలవాగుకు వరద నీరు పోటెత్తింది. మూడో విడత మిషన్ కాకతీయలో భాగంగా మల్లెపూల వాగును ఆధునీకరించారు. మల్లెపూల వాగు ద్వారా వరదనీరంతా మండల పరిధిలోని శ్రీరాంపురం పెద్ద చెరువు, అక్కడ నుంచి నాగుపల్లి శివారు ముసలిబంధం చెరువుకు చేరుతుంది. ఆ చెరువు అలుగు ద్వారా బేతుపల్లి పెద్ద చెరువులోకి ఈ వరదనీరు చేరుతుంది.



నిండిన దమ్మపేట పేరంటాళ్ల చెరువు



అలుగు పోస్తున్న నందంవారికుంట

## లోకల్ వాయిస్

### డ్రైయిన్లు ఏర్పాటు చేయాలి



దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో సైడ్ డ్రైయిన్లు లేవు. దీంతో అంతర్గత రోడ్ల బురదమయంగా మారుతున్నాయి. సీసీ రోడ్లు కూడా ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి. గ్రామంలో చాలా మంది వృద్ధులు, వితంతువులు ఆసరా పెన్షన్‌కు అర్హులుగా ఉన్నారు. వారందరికి ఆసరా పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి.

–అడపా వెంకటనర్సయ్య, మందలపల్లి



## వెండితెర



తెలుగు

**జయజానకినాయక:** వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30; బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30; **ఫిదా:** శ్రీబాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30. **వాసుకి:** శ్రీనివాస (సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30. **నేనేరాజు నేనేమంత్రి:** సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30, **గౌతంనంద:** శ్రీసాయి బాలాజీ (సత్తుపల్లి), 11.30, 2.30, 6.30, 9.30, **వైశాఖం:** కృష్ణా(సత్తుపల్లి) 11.15, 2.30, 6.30, 9.30,

# నీళ్లు తాగాలంటే.. వాగు దాటాలే..!



నీళ్ల క్యాను మోసుకుని వాగు దాటుతున్న మహిళ

వర్షం కురిసినా..కరెంట్ పోయినా... గిరిజనులకు తాగునీటి కష్టాలు తప్పవు.. దీనికి ప్రత్యక్ష నిదర్శనమే ఈ ఫొటోలో కనిపిస్తున్న దృశ్యం. అశ్వారావుపేట మండలంలోని కుడుములపాడు గ్రామంలో శనివారం కురిసిన భారీ వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తాగునీటి సరఫరా కాలేదు. ఊళ్లో ఉన్న ఒక్క చేతి పంపు పని చేయడం లేదు. దాంతో గుక్కెడు నీళ్ల కోసం ఓ గిరిజన మహిళ ప్రమాదకరంగా పొంగుతున్న వాగు దాటి చలమ నుంచి ఇలా నీళ్లు తెచ్చుకుంది.- అశ్వారావుపేటరూరల్

## క్లుప్తంగా..

### చిన్నారులకు వ్యాక్సినేషన్

**అశ్వారావుపేటరూరల్:** మండల పరిధిలోని సున్నంబట్టి, పెదవాగు ప్రాజెక్టు ఆశ్రమ పాఠశాల, నారాయణపురం కాలనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం చిన్నారులకు మీజిల్స్, రుబేల్లా వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఘనంగా ఫొటోగ్రఫీ డే



**అశ్వారావుపేటరూరల్:** ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక ఫొటో గ్రాఫర్లంతా కలిసి శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ రోడ్ నుంచి రింగ్‌రోడ్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా ప్రదర్శన నిర్వమించారు. నిరుపేద ఫొటో గ్రాఫర్లను ప్రభుత్వం అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్లు రాంబాబు, రాము, ఆదినారాయణ, గోపి, ఎస్‌కే షఫి, పల్లెల వెంకటేశ్వరరావు, ఆనంద్, నాగేశ్వరరావు, బాబా పాల్గొన్నారు.

### పాఠశాలల్లో మానిటరింగ్

**దమ్మపేట:** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మూడేళ్ల విద్యాప్రణాళిక కార్యక్రమాలను జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు శనివారం విచారణ చేపట్టారు. మండల పరిధిలోని పట్వారీగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాలపల్లి ప్రాథమికోన్నత, జమేదార్ బంజర్ ప్రాథమిక పాఠశాలల్లో సభ్యులు విచారణ చేపట్టారు. విద్యార్థుల విద్యాప్రగతిని పరిశీలించారు. కార్యక్రమంలో లీడర్ శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మి ఉన్నారు.

## అనుమతి తప్పక తీసుకోవాలి

- దమ్మపేట ఎస్సై ప్రవీణ్ కుమార్



ప్రవీణ్‌కుమార్

**దమ్మపేట:** పండుగలను ప్రజలు శాంతియుత వాతారణంలో జరుపుకోవాలని దమ్మపేట ఎస్సై జలకం ప్రవీణ్‌కుమార్ ఉత్సవ కమిటీలకు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని అన్నారు. మండపాలు ఏర్పాటు చేసేవారు పోలీసుల అనుమతి తప్పక తీసుకుని, వివరాలను తమకు చేలియజేయాలని సూచించారు. మండపాల ఏర్పాటు చేసే స్థల యజమాని, విద్యుత్ శాఖ ఏఈల అనుమతులతో పాటు, మైక్ పర్మీషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను అర్ధరాత్రి వరకు కాకుండా నిర్ణీత సమయాలకే ముగించాలని సూచించారు. హద్దుమీరి ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొనసాగుతున్న 'తపాలా' ఉద్యోగులు సమ్మె

**అశ్వారావుపేటరూరల్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఉద్యోగులు నిరసర వ్యక్తం చేశారు. సమ్మెలో జీడీఎస్‌యూ (ఆలిండియా గ్రామీణ డాక్ సేవర్స్ యూనియన్) కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు సుబ్రహ్మణేశ్వరరావు, దుర్వాసరావు, ఎండీ ఫైజుద్దీన్, ఎస్‌కే లాల్ అహ్మద్, పాశం రామారావు, ఎండీ.యాఖుబ్ అలీ ఉన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో ఏటీడీఓ తనిఖీ

**దమ్మపేట:** మండల పరిధిలోని అంకపాలెంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం దమ్మపేట ఏటీడీఓ లక్ష్మణ్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థినుల హాజరు పట్టికలను పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 667 మంది విద్యార్థులకు గాను శనివారం 614 మంది తరగతులకు హాజరైనట్లు గుర్తించారు. అనంతరం తయారు చేస్తున్న వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

**సున్నంబట్టి పాఠశాలలో తనిఖీ**

**అశ్వారావుపేటరూరల్:** మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలోని ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలను శనివారం పాల్వంచ ఏటీడీఓ లక్ష్మణ్‌బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.



వంటను పరిశీలిస్తున్న ఏడీడీఓ

మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఎం కోటయ్య, వార్డెన్ గోవింద్ ఉన్నారు.

## ప్రభుత్వ విద్య పరిరక్షణకు ఉద్యమం

**ములకలపల్లి:** ప్రభుత్వ విద్య పరిరక్షణకు ప్రతి విద్యార్థి ఉద్యమించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంటి పిలుపునిచ్చారు. శనివారం ములకలపల్లిలో జరిగిన అఖిల భారత సమాఖ్య మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాలయాలు, హస్టళ్లలో సరైన వసతులు లేక విద్యార్లులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం 22 మంది సభ్యులతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా బజ్జూరి ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చాముకురి సాయి ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నరాటి ప్రసాద్, గజ్జెల సందీప్ ఉపేందర్,శివ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను ఉపయోగించుకోవాలి



మాట్లాడుతన్న డీసీఓ మైకెల్ బోస్

**ములకలపల్లి:** సహకార సంఘలను ఏర్పాటు చేసుకోవడం వల్ల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా సహకార అధికారి (డీసీఓ) మైకెల్ బోస్ అన్నారు. శనివారం ములకలపల్లిలోని గుడ్‌షఫడ్ స్వచ్ఛంద సంస్థ సిష్టర్ ఫిలో ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొదుపు చేయడం వల్ల కుటుంబంలో ఆర్థిక పరిస్థితి ఏర్పడినప్పుడు నగదు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ములకలపల్లి పీఏసీఎస్ మాజి సీఈఓ కె.సాంబశివరావు, సంస్థ న్యాయవాది గరికె సంపత్ కుమార్, జి.సురేష్, డి.పాపారావు, కె.సుజాత, మండలంలోని వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# చేప చిక్కింది..!



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పలువురు గిరిజనులు చేపల వేటలో నిమగ్నమయ్యారు. మండల పరిధిలోని గుమ్ముడవల్లి వద్దగల పెదవాగు ప్రాజెక్టు కుడి కాలువ వద్ద స్థానిక గిరిజనులు శనివారం చేపలు పట్టుకున్నారు. కాలువ వద్ద వల వేసి చేపలు పట్టారు. ఈ దృశ్యాలను 'సాక్షి' కెమెరాలో బంధించింది. - అశ్వారావుపేటరూరల్

## ఇంటర్వ్యూ

**అంశం : వ్యాధులు.. జాగ్రత్తలు**

**కమ్ముల ప్రయాంక**

**పీహెచ్‌సీ వైద్యాధికారిణి, ఎర్రగుంట**



**ప్రశ్న:** ప్రస్తుతం వర్షాలు పడ్తున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. మీరు తీసుకున్న జాగ్రత్త చర్యలు ఏమిటి ?

**జవాబు:** వ్యక్తి గత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను చైతన్యవంతం చేశాం. దోమలు, ఈగలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోమంటున్నాం.

**ప్రశ్న:** ఆరోగ్యం పట్ల ఎలాంటి సూచనలు ఇస్తున్నారు ?

**జవాబు:** కాచి, చల్లార్చిన నీళ్లు తీసుకోవాలి, వేడి ఆహారం తీసుకోవాలి. నిల్వ ఉన్న మాంసాహారం తీసుకోవద్దు.

**ప్రశ్న:** మీ ఎరిధిలో ఎన్ని సబ్‌సెంటర్లు ఉన్నాయి ?

**జవాబు:** ఏడు సబ్‌సెంటర్లు ఉన్నాయి. స్టాఫ్ నర్స్‌పోస్ట్ ఖాళీగా ఉంది.

**ప్రశ్న:** గ్రామాల్లో ప్రత్యేకంగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నార ?

**జవాబు:** లేదు, ప్రస్తుతం బీజిల్స్ రుబెల్లా వ్యాధినిరోధక వ్యాక్సీన్ వేసే కార్యక్రమం నడుస్తుంది.

– అన్నపురెడ్డిపల్లి

హలో సాక్షి..

| | |
|---|---|
| భద్రాచలం | 99080 81167 |
| భద్రాచలం టౌన్ | 84668 48560 |
| భద్రాచలం అర్బన్ | 73969 49216 |
| దుమ్ముగూడెం | 81794 25970 |
| పర్ణశాల | 88971 24214 |
| చర్ల | 94407 15927 |

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | ఆగస్టు | 20 | 2017
మన భద్రాచలం




చర్ల: మండలంలోని కలివేరు నుంచి పెదమిడిసిలేరు వరకూ ఉన్న బీటీ రోడ్డు అధ్వానంగా తయారయ్యింది. పలు చోట్లు పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాటిలో నీళ్లు నిలిచి ఎక్కడ గుంతలు ఉన్నాయో అర్థం కాక వాటిలో వాహనాలు పడి పలువురు గాయాలపాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్డుకు పలు చోట్ల పడిన గుంతలను పూడ్చాలి.

పంపిన వారు: సోడి పృథ్వీ, చినమిడిసిలేరు

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

# ఎడతెరపి లేని వర్షం

- ఏజెన్సీలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- సరిహద్దు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ఇబ్బందుల్లో గిరిజనులు
- పర్ణశాల వద్ద వరద నీటిలో మునిగిన నారచీరెలు, సీతమ్మవారి విగ్రహం

చర్ల:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులుగా చర్ల మండలాన్ని వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్ట్‌లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుండగా పలు గ్రామాలలో ఉన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రెండు రోజులుగా కూలీలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఇప్పటికే మండలంలో 80 శాతం రైతులు వరి నాట్లను పూర్తి చేయగా ... వేసిన వరి పంటలు వరదనీటిలో మునిగాయి. మండల కేంద్రంలోని గణేష్‌నగర్, పశు వైద్యశాల సెంటర్, పాతచర్ల, పూజారిగూడెం, సీఆర్‌కాలనీ, లింగాపురంపాడు, లింగాపురం, గొంపల్లి, కొత్తపల్లి, మొగ్గళ్లపల్లి, తేగడ, సత్యనారాయణపురం, దానవాయిపేట, తదితర గ్రామాలలోని పల్లపు ప్రాంతాలలో రోడ్లను వరదనీరు ముంచెత్తింది. మండలంలోని చింతవాగు, రోటింతవాగు, జెర్రిపోతులవాగు, పగిడివాగు, ఈతవాగు, టపావాగు, జోడిచీలికలవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆర్ కొత్తగూడెం నుంచి కుర్నపల్లికి వెళ్లే మార్గంలో చింతగుప్ప వద్ద ఉన్న చింతవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సరిహద్దు ప్రాంతంలో ఉన్న కుర్నపల్లి, బోదనెల్లి, ఎర్రబోరు, చింతగుప్ప, కురకట్‌పాడు రామచంద్రాపురం గ్రామాలకు శుక్రవారం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా పెదమిడిసిలేరు గీసరెల్లి మీదుగా బత్తినిపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న రెండు వాగులు కూడా రెండు రోజులుగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బత్తినిపల్లికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా ప్రాంతాలలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉంజుపల్లి నుంచి పూసుగుప్పకు వెళ్లే మార్గంలో ఉన్న రోటింతవాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తుండగా పూసుగుప్ప వాసులకు రెండు రోజులుగా మండల కేంద్రంతో రాకపోకలు బందయ్యాయి. అదే విధంగా మండల కేంద్రం నుంచి లింగాపురం వైపునకు వెళ్లే మార్గంలో లింగాపురంపాడు వద్ద ఉన్న ఈతవాగు చప్టాపై వరదనీరు ప్రవహిస్తుండడంతో లింగాపురం, గొంపల్లి, కొత్తపల్లి, మొగళ్లపల్లి, చింతకుంట గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుండడంతో ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు జీపీపల్లి, సీ కత్తిగూడెం మార్గం గుండా అతికష్టం మీద చర్లకు వచ్చి పోతున్నారు. శనివారం చర్లలో 84.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు చర్ల తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు.



లింగాపురంపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఈతవాగు



కుదునూరులో ఇళ్లల్లో నుంచి ప్రవహిస్తున్న వరదనీరు

పర్ణశాల: ఏజెన్సీలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. దీంతో గుబ్బలమంగి, సీత వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వానలకు మండలంలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. పైడాకులమడుగు చెరువు అలుగు పడడంతో కె.లక్ష్మీపురం గ్రామ శివారులోని లోలెవల్ బ్రిడ్జి నీట మునిగింది. దీంతో గౌరారం, లింగాపురం, పైడాకులమడుగు, బురదమడుగు, పైడిగూడెం, తోగ్గూడెం, సుజ్ఞానపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

**నీట మునిగిన నారచీరలు సీతమ్మవారి విగ్రహం:**



వరద నీటితో నిండుగా ఉన్న చెరువు



లక్ష్మీపురం వద్ద నీట మునిగిన లోలెవల్ బ్రిడ్జి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు సీత వాగు పోంగి ప్రవహిస్తుంది. దీంతో నార చీరల ప్రాంతంతో పాటు సీతాదేవి విగ్రహాన్ని వరద నీరు ముంచింది.

**రైతులకు కాసుల వర్షం:**

ఏజెన్సీలోని రైతులకు ఈ వానలు వరంగానే చెప్పవచ్చు. గత నెల రోజులుగా సరైన వానలు లేక నాట్లు వేయలేని స్థితిలో ఉన్న రైతులకు రెండు రోజులుగా కురుస్తున్న వానలు వారిలో అనందాన్ని నింపాయి.

దుమ్ముగూడెం: బంగాళాఖాతంలో ఎర్పడిన అల్ప పీడన ఉపరితల ఆవర్తనతో మండలంలో రెండో రోజు వర్షం ఎడతెరిపిలేకుండా కురిసింది. మండలంతో ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు కురవడంతో మండలంలోని ప్రధావాగులైన పార్కెల వాగు, తూరుబాకవాగు, చిన్నగుబ్బలమంగి వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పాటు మండలంలో ఉన్న చెరువులు కుంటలు నిండుకున్నాయి. పలు చోట్ల చెరువులు అలుగు పడి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలలో ఇటీవలే వేసిన వరి నాట్లు పలు చోట్ల వర్షపు నీటిలో మునగి పోయాయి. పలు చోట్ల రహదారులపైకి వర్షపు నీరు చేరి ప్రజలు రాక పోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులు బడికి వెళ్లక పోవడంతో పలు చోట్ల పాఠశాలలు తెరవని పరిస్థితి నెలకొంది.



చిన్న ఆర్లగూడెం వద్ద మునిగిన వరిపొలం

## న్యూస్‌బాక్స్

### 22న పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

భద్రాచలంటౌన్: ఈనెల 22న పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాచలం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.జీవరత్నం, కే మధుసూదనరావు, అసోసియేట్ అధ్యక్షుడు జి.భూషణరావులు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. మెడివిజన్ ఐ కేర్ సెంటర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఉదయం 10గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చే పెన్షనర్లు తమ వెంట హెల్త్‌కార్డును తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయుటకు వెంకన్న, వెంకటపతిరాజు, విష్ణుమూర్తి, సౌదామణి, శారమ్మ, సీతారామిరెడ్డి, రాజు, వీరరాజు, వెంకటేశ్వరరావు, సాదల్లాఖాన్‌లు సహకరించినట్లు పేర్కొన్నారు.

### కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

చర్ల: ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకుగానూ చేపట్టిన ప్రత్యేక ఎంఆర్ వ్యాక్సినైజేషన్ కార్యక్రమం చర్ల మండలంలో ప్రహసనంలా కొనసాగుతోంది. ఓ వైపు మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ వైద్యాధికారులు, సిబ్బంది నిర్దేశిత ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కళాశాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను ముమ్మరంగా వేస్తున్నారు. వ్యాక్సినైజేషన్ కార్యాక్రమం ప్రారంభమయ్యి మూడు రోజులు కావస్తుండగా చర్ల ప్రభుత్వ వైద్యశాల పరిధిలో నాటికి 2780 మంది చిన్నారులకు, సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో 1610 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. చర్ల, సత్యనారాయణపురం ప్రభుత్వ వైద్యశాలల వైద్యాధికారులు డాక్టర్ జానకిరాం, డాక్టర్ మణికంఠరెడ్డి పర్యవేక్షణలో చిన్నారులకు వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేస్తున్నారు.



సత్యనారాయణపురంలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

## లోకల్ వాయిస్

### భద్రాచలానికి బస్సు ఏర్పాటు చేయాలి



చర్ల: చర్ల నుంచి గతంలో తెల్లవారు జామున భద్రాచలానికి బస్సు సర్వీస్ ఉండేది. గత రెండేళ్ల క్రితం ఈ సర్వీస్‌ను భద్రాచలం డిపో అధికారులు రద్దు చేశారు. దీంతో తెల్లవారు జామున దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారికి ఇబ్బందికరంగా ఉంది. అటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఒక్కో సారి అవి సమయానికి రాకపోవడంతో పనులను రద్దు చేసుకోవాల్సి వస్తుంది. నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షలకు, ఇంటర్వ్యూలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. చర్ల నుంచి తెల్లవారు జామున 4 గంటలకు భద్రాచలానికి బస్సును ఏర్పాటు చేయాలి. అధికారులు చర్యలు తీసుకోవాలి.

బి.సుధాకర్,
జూనియర్ లెక్చరర్, చర్ల



## వెండితెర



ఫిదా
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.30, 6.00, 9.00.
నేనే రాజు.. నేనే మంత్రి
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
లై
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

## పొంచిఉన్న ప్రమాదం...

దుమ్ముగూడెం: ఎన్నడో వేసిన విద్యుత్ లైను కాదు..ఇటీవల నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం వేసిన స్తంభం ఇది...నెలలు గడవక ముందే ఎలా వంగి పోయిందో చూడండి...లచ్చిగూడెంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ వారు 33 కేవీ లైన్ ఇటీవల ఏర్పాటు చేశారు. ఈ లైన్ దుమ్ముగూడెం సబ్ స్టేషన్ వరకు ఏర్పాటు చేశారు. కాగా మార్గ మధ్యలోని లచ్చిగూడెం, ఆర్లగూడెం గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన స్తంభం నాణ్యత లేక పోవడంతో వంగి పోయింది. ప్రధాన రహదారి పక్కనే స్తంభం ఉండడంతో ఎప్పుడు పడి పోతుందేమోనని ఆ రహదారి గుండా వెళ్లే వారు భయాందోళన చెందుతున్నారు.



## నానాజీ జయంతి వేడుకలు

**చర్ల:** డాక్టర్ ఎంఎస్ నానాజీ 67వ జయంతిని శనివారం చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు ఆయన వైద్య రంగం ద్వారా ఈ ప్రాంత ప్రజానీకానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేయడంతో పాటు సాయినగర్‌లో గల కొమరం బీం విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పరుచూరి రవీంద్రబాబు, దొడ్డా ప్రభుదాసు, సంపత్ పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళం

**భద్రాచలం:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి హన్మకొండకు చెందిన ఈ సుధీర్ దంపతులు రూ.1లక్ష 116లు విరాళంగా శనివారం ఆలయ అధికారులకు అందజేశారు. ముందుగా రామున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.

## ఆదర్శ పంచాయతీగా నిలుపుదాం

**చర్ల:** సత్యనారాయణపురం గ్రామ పంచాయతీని సంపూర్ణ మరుగుదొడ్ల వినియోగ గ్రామ పంచాయతీగా చాటుకుందామని ఎంపీడీఓ బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో శివలింగాపురంలో నిర్మాణంలో ఉన్న 40 మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈనెల చివరి లోగా పనులు పూర్తి చేయాలని ఆయన స్థానికులకు సూచించారు. పంచాయతీ పరిధిలోని గ్రామాలలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద 175 మరుగుదొడ్లు మంజూరు కాగా ఇప్పటికే 135 మంది నిర్మాణాలను పూర్తి చేశారని, మిగిలిన 40 మంది మరుగుదొడ్ల నిర్మాణంలో ఉన్నందున ఈనెల చివరిలోగా వీటిని పూర్తి చేసి సంపూర్ణ మరుగుదొడ్ల వినియోగ గ్రామ పంచాయతీగా నిలుపుదామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పర్శిక ఏడుకొండలు, ఉప సర్పంచ్ ముదిండి రాంపండు, ఉపాధి హామీ ఏపీఓ ఎంపీవీకే చైతన్య, జేఈ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.

## రామయ్యకు కల్యాణోత్సవం



ఇత్తడి కవచం అందజేస్తున్న భక్తుడు

**పర్ణశాల:** పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారికి పునఃర్వాసు నక్షత్రం సందర్భంగా కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పల్లకిపై మేళ తాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయ ప్రాకార మండపంలో స్వామివారికి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణ గావించారు. అనంతరం వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్యకల్యాణం జరిపించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి ప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు భాస్కరచార్యులు, నర్సింహాచార్యులు, ఆలయ ఇన్‌చార్జి సాయిబాబు, సిబ్బంది రాము పాల్గొన్నారు.

**స్వామివారికి ఇత్తడి కవచం బహూకరణ:** శ్రీసీతారామచంద్రస్వామి స్వామివారికి కొత్తగూడెంకు చెందిన ముక్కెర రామయ్య, సమ్మక్క దంపతులు ఇత్తడితో తయారు చేసిన యోగ పీఠంను బహూకరించారు. ఈ కవచాన్ని శనివారం ఆలయ ఇన్‌చార్జి సాయిబాబుకి అందజేశారు.

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**దుమ్ముగూడెం:** ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటో గ్రాఫర్లు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని లక్ష్మీనగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫొటో గ్రఫీ పితామహుడు లూయిస్ ఢాగురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ములకపాడు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పూదోట విజయ్ కుమార్, పుట్టా శ్రీరామూర్తి, కోశాధికారి పిలకా నాగేశ్వరరావులతో పాటు అపకా.సాగర్, మట్టా నరేష్, ప్రవీణ్ సాయి పాల్గొన్నారు.

**భద్రాచలంటౌన్:** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గల క్లాసిక్ ఫొటో స్టూడియో నందు భద్రాచలం మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే షరీఫ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా భద్రాచలం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నండ్రు గోపి హాజరైయ్యారు. ముందుగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి 178 ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ కేక్‌ను డాక్టర్ నండ్రు గోపీ కట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్‌లోని శాశ్వత సభ్యులకు డ్రా పద్ధతిన రూ.10వేలు ఋణ సౌకర్యం అందజేశారు. కార్యక్రమానికి జిల్లా కోశాధికారి పీఎస్ బాబు, జిల్లా కన్వీనర్ ఎండీ బాబాజీ, జిల్లా సమన్వయ కర్త కే.శ్రీనివాస్, భద్రాచలం అసోసియేషన్ గౌరవ సలహాదారు ఎస్‌కె బాబా, అధ్యక్షుడు ఎస్‌కె జానీ, కార్యదర్శి మోహన్ జోగారావు, కోశాధికారి పీ సత్యవతి, ఉపాధ్యక్షుడు బద్ది శ్రీనివాసరావు, శివప్రసాద్, మధు, బాబూరావు, శ్రీనివాస్, రామకృష్ణ, నాగేశ్వరరావు, సురేష్, శ్రీదేవి, ప్రదీప్ పాల్గొన్నారు.



దుమ్ముగూడెంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

## బురదలో దిగబడిన ఆర్టీసీ బస్సు

**పర్ణశాల:** మండల పరిధిలోని పెద్దనల్లబల్లి ప్రధాన రహదారి వద్ద శనివారం భద్రాచలం నుంచి గౌరవరం వెళ్లే ఆర్టీసీ బస్సు రహదారి పక్కనే ఉన్న బురదలో (గొయ్యి)కూరుకు పోయింది. దీంతో బస్సు బయటకు వచ్చే పరిస్థితి లేక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. భ్రదాచలం డిపోకు చెందిన ఏపీ 28 జెడ్ 4325 అనే నంబర్ గల ఆర్టీసీ బస్సు ఉదయం గౌరవరం వెళ్తుండగా రోడ్డు పక్కకు వెళ్లగా అక్కడ ఉన్న బురద గోతిలో బస్సు దిగబడింది. దీంతో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు

## వీఆర్ఓల ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

**భద్రాచలంటౌన్:** వీఆర్ఓలను వ్యవసాయశాఖలో కలపొద్దని భద్రాచలం డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వరరావు భద్రాచలం ఆర్డీఓకు శనివారం వినతి పత్రం సమర్పించారు. రెవెన్యూ శాఖను బలోపేతం చేయాలంటే వీఆర్ఓల వ్యవస్థ ఉండాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూనెం రమేష్, వాసం నర్సింహారావు, కొమరం జోగారావు పాల్గొన్నారు.

## వాగులో బోల్తాపడిన స్కార్పియో

**దుమ్ముగూడెం:** మండలంలో లచ్చిగూడెం బ్రిడ్జి పై నుంచి ప్రమాదవశాత్తు స్కార్పియో వాహనం వాగులో పడింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో సహా మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన శనివారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి....ఒరిస్సా రాష్ట్రం మల్కన్‌గిరికి చెందిన స్కార్పియో వాహనం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి శుక్రవారం రాత్రి కిరాయికి వచ్చారు. తిరిగి వెళ్తుండగా మండలంలోని లచ్చిగూడెం ప్రధాన రహదారిపై మలుపు ఉండడంతో డివైడర్లను ఢీ కొట్టడంతో ఒక్కసారిగా వాగులో పడింది. డ్రైవర్ ప్రభాస్, సుదర్శన్ అనే యువకుడు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. వారిని 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందించారు. డ్రైవర్ ప్రభాస్‌కు, సుదర్శన్ కు స్వల్ప గాయాలైయ్యాయి. స్థానిక ఎస్సై బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల

**దుమ్ముగూడెం:** మండలంలోని 103 ఏజన్సీలకు మధ్యాహ్న భోజన బిల్లులు విడుదలైనట్లు ఎంఈఓ సున్నం సమ్మయ్య శనివారం తెలిపారు. జూలై నెలకు సంబంధించి వంట ఖర్చులతో పాటు ఏజన్సీల గౌరవ వేతనం విడుదలైందన్నారు. 103 ఏజన్సీలకు గాను రూ. 7లక్షల 34వేల 438 రూపాయలు విడుదలైనట్లు తెలిపారు. కాగా ఈ మొత్తాన్ని వారి వారి ఏజన్సీల ఖాతాలలో జమచేసినట్లు తెలిపారు.

## ఇంటర్వ్యూ

కోక్యా నాయక్
అంశం: కరెంట్ సరఫరా గురించి
ట్రాన్స్‌కో ఏడీఈ



**ప్రశ్న:** కరెంట్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులున్నాయా ?

**జవాబు:** భద్రాచలంలోనే 33/11కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక ఎటువంటి ఇబ్బందులు తలెత్తడం లేదు.

**ప్రశ్న:** పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ యోజన స్కీమ్ కింద రూ.125లకే మీటర్లు ఇస్తున్నారా ?

**జవాబు:** ఆ స్కీం భద్రాచలం పట్టణానికి వర్తించదు. దుమ్ముగూడెం మండలంలో 1200మంది దరఖాస్తు చేసుకున్నారు. త్వరలో వారందరికీ మీటర్లు ఇస్తాము.

**ప్రశ్న:** పెండింగ్ బిల్లులు వసూలు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

**జవాబు:** పెండింగ్ బిల్లులు ప్రభుత్వ కార్యాలయాలవే ఎక్కువగా ఉన్నాయి. ఇళ్ల కరెంట్ బిల్లులు ఒక నెల పెండింగ్ ఉన్నా కరెంట్ తీసివేస్తున్నాం. అందువలన ఇళ్ల కరెంట్ బిల్లులు ఎక్కువగా లేవు.

- భద్రాచలం

హలో సాక్షి..
పినపాక 9951281111
మణుగూరు రూరల్ 9492959511
మణుగూరు టౌన్ 9440230890
బూర్గంపాడు 9866471139
అశ్వాపురం 8498067621
గుండాల 8008321208
కరకగూడెం 9573726743
ఆళ్లపల్లి 9949387861

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం I ఆగస్టు I 20 I 2017

మన పినపాక





# ఉప్పొంగుతున్న వాగులు

**రాకపోకలకు తీవ్ర అంతరాయం • అన్నదాతల్లో చిగురిస్తున్న ఆశలు • అశ్వాపురంలో 34.4 మి.మీ వర్షపాతం**

**ఆళ్లపల్లి:** రెండు రోజులుగా కురుస్తున్న వానలకు మండలంలోని వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం నుంచి ఆగకుండా వాన కురుస్తోంది. జల్లేరు, కిన్నెరసాని, దున్నపోతుల వాగు, మాడెసెల వాగులు పొంగిపొర్లుతున్నాయి. చుట్టుపక్క గ్రామాలకు మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. అంతర్గత రోడ్లు బురదమయంగా మారడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపై నీరు నిలిచింది. మండలంలోని ఎర్రచెరువు, మొద్దులచెరువు, రేగడి చెరువు, మర్కోడు, సుద్దరేవు చెరువులు అలుగులు పోస్తున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగు



మొండికుంటలో వరినాటు వేస్తున్న మహిళలు

**అశ్వాపురం:** నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజులుగా వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. జూలై చివరినాటికి వరినాట్లు పూర్తి కావాల్సి ఉన్నా వర్షాభావ పరిస్థితుల కారణంగా వరినాట్లు అరకొరగానే వేశారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిస్తే ఆగస్టు 15 వరకు వరినాట్లు వేయవచ్చని వ్యవసాయ అధికారులు సూచించడంతో.. అన్నదాతలు వరుణుడి కరుణ కోసం ఆశగా ఎదురు చూశారు. వాన దేవుడు కరుణించాడు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. జలాశయాలు, చెరువులు, కుంటల్లో భారీ స్థాయిలో నీరు చేరింది. తాలిపేరు, కిన్నెరసాని, పెద్దవాగు ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున వరద నీరు చేరి ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో అన్నదాతల ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లాలోనే పెద్ద చెరువుల్లో ఒకటైన కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువుకు ఈ వర్షాలకు రెండు అడుగుల నీరు చేరింది. ఆయకట్టు రైతులు వరినాట్లు ముమ్మరం చేశారు. అరకలు, ట్రాక్టర్లతో పొలాలు దున్నడం, పారపనులు, వరినాట్లు, నాటుకు పొలాలు సిద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున వరినాట్లు వేశారు. అంతేకాకుండా పత్తి, మొక్కజొన్న చేలు పచ్చగా కళకళలాడుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**భారీ వర్షపాతం నమోదు..**

మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. శనివారం 34.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. రహదారులు జలమయమయ్యాయి. ఎడతెరిపిలేని వర్షానికి ప్రజలు కొంత ఇబ్బందులకు గురయ్యారు. గొందిగూడెం, ఎలకలగూడెం గ్రామాల్లోని ఇసుక, లోతు వాగులు పొంగి ప్రవహించి గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గిరిజనులు బాహ్య ప్రపంచానికి దూరమయ్యారు. వాగులు, వంకలు ప్రవహించడంతో తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు వరినాట్లు ముమ్మరం చేశారు. మండలంలోని చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతున్నాయి. ప్రధాన వ్యవసాయ వనరైన తుమ్మలచెరువు నీటి మట్టం 13 అడుగులకు చేరింది.



రోడ్డుపై నీరు నిలిచి ఉన్న దృశ్యం

**మణుగూరు:** మండలంలోని రామానుజవరం పంచాయతి పరిధిలోని సాంబాయిగూడెం గ్రామంలోని ప్రధానరహదారిపై వర్షం వచ్చినపుడు నీరు నిలిచి పోతుంది. దీని వలన వాహనాలు వెళ్ళేసమయంలో పక్కన ఉన్న మనుషులపై బురద నీరు పడుతుంది. అధికారులు వెంటనే రోడ్డు పక్కన కాలువ తీయించి నీరు నిలువ ఉండకుండాచూడాలి. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

పంపినవారు...
శ్రావణ్‌కుమార్,
సాంబాయిగూడెం

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

## న్యూస్‌బాక్స్

### పీహెచ్‌సీ తనిఖీ



తనిఖీ చేస్తున్న రాష్ట్ర వైద్యపర్యవేక్షణ అధికారి సాయిరాం

**కరకగూడెం:** రాష్ట్ర వైద్యపర్యవేక్షణ అధికారి డాక్టర్ సాయిరాం కరకగూడెం పీహెచ్‌సీని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి సిబ్బందితో స్థానికంగా ఉన్న ఆరోగ్య సమస్యలపై మాట్లాడారు. అనంతరం హెచ్‌ఈఓ గొంది వెంకటేశ్వర్లుతో కలిసి కరకగూడెంలో మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమంలో పాల్గొని, చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు.

### పిల్లలకు మీజిల్స్,రుబెల్లా వ్యాక్సిన్ వేయించండి



అనంతోగులో రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

**గుండాల/ఆళ్లపల్లి:** 9నెలల నుంచి 15 సంవవత్సరాల లోపు పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్‌ను ఈనెల 25లోపు వేయించు కోవాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ భాస్కర్, మలేరియా జిల్లా అధనపు వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ముత్తాపురం సబ్‌సెంటర్ పరిధిలో నిర్వహించిన వాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గుండాల పీహెచ్‌సీ పరిధిలో 1750 మందికి, ఆళ్లపల్లి పీహెచ్‌సీ పరిధిలో1724 మంది పిల్లలకు ఈ వ్యాక్సిన్లు వేసినట్లు చెప్పారు. ఆళ్లపల్లి మండలంలోని వైద్యాధికారి నాగమణి ఆధ్వర్యంలో అనంతోగు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సుకుమార్, నాగశ్రీ, సుధాకర్, ఎంఎల్‌టీ సత్యం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**మణుగూరు:** సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం వృత్తి శిక్షణ కోర్సులకు పరీక్ష నిర్వహించారు. సింగరేణి సేవా సమితి మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల నందు శిక్షణ ఇచ్చిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వోటూ జీఎం కె.నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఈ శిబిరాలను ఉపయోగించుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు.

### కార్మిక సంఘాల పోరాట ఫలితమే వేతనాల పెంపు

**మణుగూరురూరల్:** కార్మిక సంఘాల పోరాట ఫలితమే వేతనాల పెంపుకు కారణమని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు తోట రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు దుర్గ్యాల సుధాకర్ అన్నారు.

శనివారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐక్య కార్మిక సంఘాలకు పెద్దన్న పాత్ర పోషించిన ఏఐటీయూసీ సమాన పనికి సమాన వేతనం అనే నినాదంతో పోరాడటం వల్లనే కార్మికులకు వేతనాలు పెరిగినట్లు చెప్పారు. సమావేశంలో వీరభద్రం, సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

### పోలీసులు పద్ధతి మార్చుకోవాలి



మాట్లాడుతున్న రేగా కాంతారావు

**పినపాక:** ఏడూళ్ళ బయ్యారం పోలీసులు పద్ధతి మార్చుకోవాలని, కావాలనే కాంగ్రెస్ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శనివారం ఏడూళ్ళబయ్యారం క్రాస్‌రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సీఎం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని వాపోయారు. పోలీస్‌స్టేషన్‌లో ప్రజలకు రక్షణ లేదని, పెద్దలకు గౌరవం లేదన్నారు. ఏడూళ్లబయ్యారం సీఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, త్వరలోనే బాధితులతో కలిసి పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని కాంతారావు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారావు, రవివర్మ, భ్రధయ్య, సత్యనారాయణ, శ్రీకాంత్, గుమ్మడి గాంధీ పాల్గొన్నారు.

## పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి



**పినపాక:** తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు చిన్న పిల్లలకు వ్యాక్సిన్లు వేయించాలని ప్రత్యేక పరిశీలకులు సాయిరాం అన్నారు. శనివారం రాధిక కాన్సెప్ట్, ఎక్స్‌లెంట్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వాక్సిన్లు వేశారు. వైద్యాధికారులు సుధీర్ నాయక్, శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | ఆగస్టు | 20 | 2017

12
మన పినపాక



## వెండితెర



**జయ జానకి నాయక :** శ్రీసత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్ (బండారుగూడెం), **లై:** శివం (సారపాక) బూర్గంపాడు, **ఫిదా:** సీతారామ థియేటర్

### ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఆందోళనలు

**మణుగూరురూరల్:** ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని టీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.భాస్కర్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం మణుగూరులోని ఆసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.



దుగాలు చెక్కుతున్న కూలీలు

### వరినాట్లు జోరు..

**బూర్గంపాడు:** రెండురోజులుగా ఏకధాటిగా వర్షాలతో మాగాణుల్లో వరినాట్లు తుదిదశకు చేరుకుంటున్నాయి. వర్షపునీటిని నిలుపుకునేందుకు అన్నదాతలు కూలీలతో కలిసి శ్రమిస్తున్నారు. మాగాణుల్లో గట్లు పటిష్టం చేస్తున్నారు. శనివారం బూర్గంపాడులో పలుచోట్ల ఇలాంటి దృశ్యాలే కనిపించాయి.

# ఫొటో ఒక మధుర జ్ఞాపకం

## మణుగూరు ఎస్‌ఐ కుమారస్వామి

**మణుగూరుటౌన్:**

ఫొటో ఒక తీపి గుర్తు అని మణుగూరు ఎస్‌ఐ కుమారస్వామి అన్నారు. శనివారం మణుగూరులో జరిగిన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫొటో ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని, ఒక వ్యక్తి చిన్నతనంలో ఏవిధంగా ఉన్నాడో.. పాత ఫొటో చూస్తేనే తెలుస్తుందన్నారు. అనంతరం ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక బాలభారతి పాఠశాలకు ఒక క్వింటా బియ్యం అందజేసి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌బీహెచ్ మేనేజర్ రమణ, సంఘం సభ్యులు పూర్ణచందర్‌రావు, కృష్ణ, రైసాబ్, కరుణాకర్, 70మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ కుమారస్వామి

**కరకగూడెం:** మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు కీసర సుధాకర్‌రెడ్డి సభ్యులకు సంఘ సభ్యత్వం, ఇన్సూరెన్స్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కమలాకర్, ప్రసాద్, కృష్ణ, రంజిత్ పాల్గొన్నారు.



సభ్యులకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి

**బూర్గంపాడు:** మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ గొల్లమందల సాయికుమార్ ఇటీవల మృతి చెందాడు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు సాయికుమార్ కుటుంబానికి ఆర్థిక సాయమందించారు. సాయికుమార్ తల్లికి కొత్తబట్టలు, రూ.2వేల నగదు, బియ్యం, నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో ఎంపీ సుబ్రహ్మణ్యం, కామేశ్వరరావు, రామకృష్ణ, నాగరాజు, నవీన్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆర్థిక సాయమందిస్తున్న దృశ్యం

## బీజేపీలోకి తారాప్రసాద్

**మణుగూరురూరల్:** నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో తనవంతు కృషి చేస్తానని బీజేపీ పార్టీలో శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హసరాజ్ గంగారం అయ్యర్ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ సమక్షంలో పార్టీలో చేరిన తారాప్రసాద్ అన్నారు. ఈమేరకు శనివారం మణుగూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గం నుంచి 35మంది టీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరినట్లు చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ సారంగుల అమరనాథ్, పినపాక నియోజకవర్గం నుంచిజిల్లా ఉపాధ్యక్షుడు పున్నం భిక్షపతి, పెరుగు రవిందర్, గడ్డం రాము, దాట్ల రమకృష్ణంరాజు, పానకాలరావు, మదుసూదన్, రమణమూర్తి, నిరంజన్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రసాద్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## పారిశుధ్య పనులు చేపట్టాలని వినతి

**మణుగూరురూరల్:**

సమితిసింగారం పంచాయతీ బుడిగ జంగాలవాడల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల అభివృద్ధి అధికారి డి.పురుషోత్తంకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురుగు ముత్తయ్య మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆమడ దూరంలో బేడ బుడిగ జంగాల గుంపులు ఉన్నాయన్నారు. సమితిసింగారం పంచాయతీ చెరువుముందు సింగారం, రైల్వే గేట్ కూనవరం సమీపంలో ఉన్న బేడబుడిగ జంగాల గుంపుల్లో కనీసం వీధిలైట్లు కూడా లేవన్నారు. రాత్రివేళ పురుగులు, తేళ్ళు, పాములతో భయపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు కొడిశాల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నైనారపు నాగేశ్వరరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాటిబోయిన నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న కేవీపీఎస్ నేతలు

## Zone Guide

### ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**పినపాక:** ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లకు ఈ నెల 30 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పినపాక ఎంఈఓ వీరస్వామి తెలిపారు. శనివారం ఆయన ఎంఈఓ కార్యాలయంలో మాట్లాడుతూ... 2017–18 విద్యా సంవత్సరానికి గాను ఆసక్తి గలవారు పినపాక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

### ఐటీసీ- ఎంఎస్‌కే ఆధ్వర్యంలో.. ట్రైనింగ్ ప్రోగ్రాం

**బూర్గంపాడు:** ఐటీసీ అనుబంధ మిషన్ సునేహార్ కల్ ఆధ్వర్యంలో సోమవారం బూర్గంపాడులో ఫేస్ ఎలక్ట్రికల్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు ఎంఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్ తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో యువతకు వృత్తివిద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఈ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### జర్నలిస్టులపై దాడి అమానుషం

**మణుగూరు:** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని మణుగూరు ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షుడు కృష్ణమోహన్ అన్నారు. నల్గొండ జిల్లాలో టీవీ రిపోర్టర్‌పై జరిగిన దాడికి నిరసనగా శనివారం మణుగూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు తహసీల్దార్ నాగప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

**అంశం:** శాంతి భద్రతలు

### అల్లం నరేందర్, సీఐ, అశ్వాపురం



**ప్రశ్న:** శాంతి భద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఏ చర్యలు తీసుకుంటారు?

**జవాబు:** ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించి ప్రజలకు రక్షణకు కల్పించేందుకు చర్యలు చేపడుతాం. రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తాం.

**ప్రశ్న:** అక్రమ ఇసుక రవాణాతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అరికట్టేందుకు ఏ చర్యలు తీసుకుంటారు?

**జవాబు:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** మండలంలో గుట్కా అమ్మకాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**జవాబు:** గుట్కా అమ్మకాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

**జవాబు:** ప్రజలు చట్ట వ్యతిరేక, సంఘ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించినా, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి.

– అశ్వాపురం



**ఇల్లెందుఅర్బన్:** పట్టణంలోని ఎల్బీఎస్‌నగర్‌లో గల ఎన్జీవోఎస్ కాలనీలో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. చినుకుపడితే చిత్తడిగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి తమ కాలనీకి సీసీ రోడ్లు నిర్మించాలి.

పంపిన వారు: మాధవ్, ఎన్జీవోస్‌కాలనీ

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705348031

# జోరుగా వానలు

ఉధృతంగా ప్రవహిస్తున్న ముర్రేడు వాగు • చెరువులు, కుంటలకు జలకళ • అన్నదాతల్లో ఆనందం • చిత్తడిగా మారిన రోడ్లు



ఇల్లెందు: వర్షపు నీటితో నిండిన పాఠశాల ఆవరణ



ఇల్లెందు: రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు



టేకులపల్లి: గొడుగులతో పాఠశాలకు వెళుతున్న విద్యార్థినులు

**ఇల్లెందు:**

ఇల్లెందు పట్టణం, మండలాల్లో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు ప్రవహించగా, చెరువులు, కుంటల్లో వర్షం నీరు చేరింది. పొలాల్లో వరద నీరు పొంగి ప్రవహిస్తున్నాయి.

రెండో రోజు శనివారం ఉదయం నుంచే వర్షం కురుస్తుడటంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ముఖ్యంగా గ్రామాల్లోని అంతర్గత రోడ్లు బురదగా మారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మసివాగు, ముర్రేడు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువుల్లో జలకళ ఉట్టిపడింది. ఎక్కడ చూసినా వర్షపు నీరు ఆకాశాన్ని పోలిన విధంగా కనిపించింది. వర్షం రాకతో రైతన్నల్లో హర్షం వ్యక్తమైంది.

**లచ్చగూడెం వాగుకు అలుగు..**

**టేకులపల్లి:** మండలంలో శనివారం రెండో రోజు భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. కారు మబ్బులు కమ్ముకుని ఒక్కసారిగా కుండపోతగా వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతర్గత రోడ్లు బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మండలంలోని బీసీ బాలికల గురుకులం, ప్రభుత్వ జూనియర్ కాలేజీతో పాటు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వరద నీరు చేరింది. పుణ్యపువాగు, మద్దిరాలవాగు ముత్యాలంవాగు, ఇనుపవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లచ్చగూడెం, ముర్రు చెరువులు అలుగులు పడ్డాయి. మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, వీధులు వరద నీటితో నిండిపోయాయి.



టేకులపల్లి: జలమయమైన బోడ బజారు క్రాస్ రోడ్డు

### న్యూస్‌బాక్స్

## ట్రైకార్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లెందురూరల్:** ట్రైకార్ రుణాలకు ఈ ఆర్థిక సంవత్సరానికి మండలంలోని ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ కనకదుర్గ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 15 తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇల్లెందు మండలానికి మొత్తం149 యూనిట్లు మంజూరైనాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారు కులం, క్రితం ఏడాది ఆదాయం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వాహనాలకైతే డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయధారిత యూనిట్లకైతే పహణీలతో ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలని ఆమె కోరారు. అభ్యర్థులు మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అభ్యర్థులు యూనిట్ల వివరాలు, అర్హత తదితక వివరాల కోసం ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించదాల్సిందిగా ఆమె కోరారు.

## పడమటిగుంపు రహదారిని పరిశీలించిన జెడ్పీటీసీ



రహదారిని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్(ఇన్‌సెట్) జేసీబీతో కాలువ తవ్వుతున్న దృశ్యం

**టేకులపల్లి:** మండలంలోని ముత్యాలంపాడు పంచాయతీ పడమటి గుంపు గ్రామంలోని రహదారి వరద నీటితో బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో 'సాక్షి'లో ఫొటో కథనం ప్రచురితమైంది. దీనికి జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు స్పందించారు. శనివారం పడమటిగుంపులోని అధ్వానమైన రహదారిని పరిశీలించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సొంత ఖర్చులతో వెంటనే మట్టిని తోలించారు. రోడ్డు నిర్మాణం చేయించారు. వరద నీరు పారేందుకు కచ్చా కాలువ తవ్వించారు.

## ప్రమాదభరితంగా ఇంకుడు గుంత

సగంలోనే నిలిపివేసిన వైనం..



సగంలోనే వదిలేసిన ఇంకుడు గుంత

**టేకులపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంకుడు గుంత నిర్మాణాన్ని తుమ్మలచెలకలో నిర్లక్ష్యంగా వదిలేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు ఆరు నెలల క్రితం గుంత తవ్వి రింగులు వేశారు. పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టి, పూడ్చి వేయాల్సి ఉండగా సగంలోనే వదిలేశారు. విద్యార్థులు నీటిని వినియోగించే ట్యాప్‌లు ఉన్న చోటే ఇంకుడు గుంత ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాల్సి ఉంది.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన




నిరసన వ్యక్తం చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

**ఇల్లెందు:** మతోన్మాదానికి వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇల్లెందు కొత్త బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు గోరక్షణ దళాల పేరుతో దళితులు, ముస్లింలపై దాడులు చేస్తున్నారని పట్టణ కార్యదర్శి రాందేవ్ కనకరాజు అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, రుద్రరాజు, నాగేష్, సమ్మయ్య, వీరస్వామి, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

## కేటీసీ పిట్1లో నిలిచిన పనులు

**టేకులపల్లి:** కోయగూడెం ఓపెన్ కాస్టు పిట్ 1లో ఓబీ పనులకు వర్షం ఆటంకంగా మారింది. చిన్న వర్షానికే పిట్‌లో చిత్తడి కావడంతో వాహనాలు జారుతున్నాయి. ప్రస్తుత వర్షానికి పిట్1లో భారీగా నీరు చేరడంతో పని చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో డంపర్లు, షావళ్లు, డోజర్లను కాంట్రాక్టర్ నిలిపివేశాడు. మూడు రోజుల నుంచి పనులు జరగడం లేదు. ఇప్పటికే సెప్టెంబర్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని పనులు వేగవంతం చేస్తున్న తరుణంలో అకాల వర్షం ఆటంకంగా మారుతోంది.

## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

**టేకులపల్లి:** కానిస్టేబుళ్లు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని టేకులపల్లి జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, ఎస్ఐ ఒడ్డేపల్లి మురళి సూచించారు. ఏప్రిల్, మే నెలల్లో నూతనంగా ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన కందుల సందీప్, చిర్ర అజయ్‌గౌడ్‌లు వారిని కలిశారు. శిక్షణ అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాజెక్టు పనిలో భాగంగా శనివారం ఇద్దరు మండలంలోని పలు గ్రామాల్లో యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బానోతు రవి నాయక్ పాల్గొన్నారు.

## వెండితెర



తెలుగు

**నేనే రాజు నేనే మంత్రి :** శ్రీ సీతారామ 70 ఎం. ఎం. ఏ/సి (ఇల్లెందు 90596 02828), 11.00, 2.00, 6.00, 9.00.

**లై :** కళాంజలి 70ఎం.ఎం. ఏ/సి (ఇల్లెందు 98850 61620) 11.00, 2.00, 6.00, 9.00.

**జయ జానిక నాయక:** లలిత్ కళామందిర్ 70 ఎంఎం. (ఇల్లెందు) 11.00, 2.00, 6.00. 9.00.

## వానొస్తే సెలవే...

**ఇల్లెందుఅర్బన్:** మండల పరిధిలోని కొత్త పూసపల్లి అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు రేకులు ధ్వంసం కావడంతో వర్షం పడితే నీరంతా గదిలోకి చేరుతోంది. దీంతో విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. జోరువాన కురిసిన రోజు అంగన్‌వాడీ ఆయా చిన్నారులను తమ ఇంటికి తీసుకెళ్లి అక్కడే మెను పెట్టి పంపిస్తున్నారు. ఈ భవనానికి మరమ్మతులు చేయాలని గతంలో మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోలేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అంగన్‌వాడీ భవనానికి మరమ్మతులు చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు, సిబ్బంది కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనం

## Zone Guide

### నేడు వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

**ఇల్లెందుఅర్బన్:** లైఫ్ సెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసంపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు సాయి చరణ్‌తేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి సైకాలజిస్ట్ గణేష్‌కుమార్ సదస్సులో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్థానిక కమ్యూనిటీ హాల్‌లో సదస్సు కొనసాగుతుందన్నారు. అదనపు సమాచారం కోసం సెల్ 9666936007 సంప్రదించాలని కోరారు.

### పది పాసైన వారే బదిలీ వర్కర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**టేకులపల్లి:** సింగరేణిలో ఇటీవల ప్రకటించిన 665 బదిలీ వర్కర్ పోస్టులకు నిబంధనల ప్రకారం యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోయగూడెం ఓపెన్‌కాస్టు వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. పదోతరగతి పూర్తి చేసి, 18–45 సంవత్సరాల లోపు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలుగులో రాత పరీక్ష విధానం ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. బదిలీ వర్కర్ పోస్టులకు కేవలం పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 2 లోపు అన్ని అర్హతలు గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ ఎన్నిక



అధ్యక్షకార్యదర్శులు శశాంక్, వేణు

**ఇల్లెందుఅర్బన్:** ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సాయిశశాంక్, ప్రధాన కార్యదర్శిగా వేణు, సమాయ కార్యదర్శులుగా అబిద్‌పాష, అభిషేక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ డే



అన్నదానం చేస్తున్న దృశ్యం

**ఇల్లెందురూరల్:** ప్రపంచ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకొని ఇల్లెందు ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలనందు రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం సుదిమళ్ల గ్రామ పంచాయతీ హనుమంతల్‌పాడ్ గ్రామంలోని ఆనాథాశ్రమంలోని పిల్లలకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, చిన్ని, ఆకుల వెంకటరమణ, యూనిస్ ఖాన్, రహీమ్, రాజు తదితరలు పాల్గొన్నారు.

**టేకుపల్లిలో...**



కేక్ కట్ చేస్తున్న ఫొటో గ్రాఫర్లు

**టేకులపల్లి:** మండలంలో ఫొటో గ్రాఫర్ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రపంచ ఫొటో గ్రఫీ వేడుకలను జరుపుకున్నారు. రూప స్టూడియోలో నిర్వహించిన కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లంతా కలిసి కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఆమెడ రవి, అలవాల శ్రీనివాస్, భూక్య లక్ష్మణ్, సైదులు, విజయ్, సంపత్, చంటి, శ్రావణ్, శేషయ్య, దామోదర్, వెంకట్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్‌హెడ్ ట్యాంకులకు రక్షణ కరువు

- వాటర్ ట్యాంకు కిందే కార్మికుడి ఆత్మహత్య
- నిబంధనలకు తూట్లు
- అలంకారప్రాయంగా బోర్డులు

**ఇల్లెందు:** పట్టణ పరిధిలో గల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల వద్ద ఇతరులకు ప్రవేశం లేదు, నిషేధించబడినది అని రాసే బోర్డులు అలంకారప్రాయంగా మారాయి. ప్రభుత్వ స్థలాల్లోకి ఇతరులు రాకూడదు, వాటిని ఆక్రమించకూడదని మున్సిపల్ అధికారులు ఎంత చురుగ్గా బోర్డులు తగిలిస్తారో, అంతే చురుగ్గా వాటి పర్యవేక్షణను పట్టించుకోవటం లేదు. ఇల్లెందు జగదాంబ సెంటర్‌లోని వాటర్ ట్యాంకు కింద విధులు నిర్వహించే కాంట్రాక్ట్ కార్మికుడు అర్జున్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ట్యాంకుల వద్ద రక్షణ చర్యలు తేటతెల్లమైంది. మధ్యాహ్నం వరకు ఇక్కడే డ్యూటీ చేసి ముగించుకుని ఇంటికి వెళ్లిన అర్జున్ రాత్రి 8 గంటల ప్రాంతంలో ట్యాంకు వద్దకు వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి సమయంలో ఇక్కడ డ్యూటీలో ఉండాల్సిన కార్మికుడు భోజనం కోసం ఇంటికి వెళ్లే క్రమంలో ఇదే అదునుగా భావించిన అర్జున్ ట్యాంకు కింద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భోజనం ముగించుకుని వచ్చిన డ్యూటీ కార్మికుడికి తన సహచర కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడటాన్ని చూసి భయంతో పరుగెత్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అక్కడ నైట్ డ్యూటీ కార్మికుడు ఉంటే అర్జున్ ఆత్మహత్యకు పాల్పడే వాడు కాదని, ఎవరూ లేక పోవటం వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో ఏదైనా ఘోరం జరిగే ఎవరు బాధ్యులని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాల్టీలో సుమారు 100 మంది వరకు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. ఇందులో సుమారు 20 మంది వరకు కార్మిక విధులు కాకుండా ఇతర పనుల్లో మునిగి తేలుతున్నారు. ఇతర పనులకు వాడుకుంటున్న కార్మికులను నీటి ట్యాంక్ వద్ద రక్షణగా ఏర్పాటు చేస్తే ఉపద్రవాలు నిరోధించే అవకాశం ఉంది.



వాటర్ ట్యాంకు గేటు ముందు ఏర్పాటు చేసిన బోర్డు

పట్టణానికి మంచినీరు సరఫరా చేసే ఓవర్‌హెడ్ ట్యాంకుల చుట్టూ రక్షణ వలయాలు లేవు. దీంతో ఈ ట్యాంకుల ఆవాస ప్రాంతంలోకి ఆకతాయిలు, జులాయిలు చేరి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రాత్రులు మద్యం సేవించేందుకు, బహిర్భూమికి అడ్డాగా వాటర్ ట్యాంకులు మారాయి. పట్టణంలో 64 వేల జనాభా, 44 వేల ఓటర్లు, 24 వార్డులున్నాయి. ఎవరైనా దుండగులు దుర్బుద్ధితో నీటిని కలుషితం చేసినట్లయితే వేలాది మంది ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పదు.

## కొనసాగుతున్న టీకాల కార్యక్రమం

**ఇల్లెందు:** మండలంలో తట్టు రుబెల్లా టీకాలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సాగుతున్నాయి. శనివారం మండలంలోని తిలక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎంపీటీసీ పూనెం సురేందర్, ఏఎన్ఎం పద్మ, టీచర్ మేరీ, ఆశా సుజాతలు పాల్గొని విద్యార్థులకు టీకాలు వేశారు.

## దహన సంస్కారానికి ఆర్థిక సాయం

**ఇల్లెందు:** ఆత్మహత్యకు పాల్పడిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు అర్జున్ దహన సంస్కారాలకు మున్సిపాల్టీ నుంచి సహాయం అందజేశారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని జగదాంబ సెంటర్ వాటర్ ట్యాంకు కింద అర్జున్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. తండ్రి మనిరాం మోతీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్ష కోసం ఇల్లెందు వైద్యశాలకు తరలించారు. శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు అర్జున్ దహన సంస్కారం కోసం కుటుంబానికి రూ. 15 వేలు అందజేశారు. నెల రోజుల క్రితం అర్జున్‌కు కుమారుడు పుట్టి అనారోగ్యంతో మృతి చెందాడు. అనారోగ్యంతో పుట్టిన కుమారుడు నెల రోజులకే మృతి చెందటం, దాన్ని తట్టుకోలేక తండ్రి ఆత్మహత్యకు పాల్పడటం విషాదంగా మారింది.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ఇల్లెందురూరల్:** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు డైలీ వేతనం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న తమకు రోజువారీ వేతనాన్ని రూ.494 పెంచుతూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, సింగరేణి సీఎండీ శ్రీధర్‌కు రుణపడి ఉంటామన్నారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కనగాల పేరయ్య, అక్కిరాజు గణేశ్, ఎంపీటీసీ సభ్యుడు మండల రామ్‌మహేష్, పట్టణ అధ్యక్షుడు సిలివేరు సత్యనారాయణ, సెక్యూరిటీ గార్డులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, కిరణ్, జితేందర్, రామ్‌చందర్, రమేష్, సాంబరాజు, రాజ్‌కూమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



సరికొండ అంజంరాజు
తహసీల్దార్
**అంశం :** కల్యాణలక్ష్మి

ప్రశ్న: మండలంలో ప్రస్తుతం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?
జవాబు: కల్యాణలక్ష్మికి 188, షాదీముబారక్‌కు 1 దరఖాస్తు వచ్చింది.
ప్రశ్న: పూర్తయినవి ఎన్ని?
జవాబు: అన్ని దరఖాస్తులను విచారణ చేశాం. 37 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 18 దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది. షాదీముభారక్ 1తో పాటు మొత్తం 134 దరఖాస్తులను అప్రూవ్ చేశాం.
ప్రశ్న: దరఖాస్తులు ఎలా చేసుకోవాలి?
జవాబు: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు సమయంలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి.
ప్రశ్న: దరఖాస్తుకు ఏఏ పత్రాలు జత చేయాలి?
జవాబు: వధువు, వరుడి ఆధార్ కార్డు, వధువు తల్లి బ్యాంకు ఖాతా, వధువు వయసు ధృవీకరణ కోసం పదోతరగతి సర్టిఫికెట్, నిరక్షరాస్యులైతే ప్రభుత్వ వైద్యుడి నుంచి ధృవీకరణ పత్రం, కార్యదర్శి లేదా వీఆర్వో ధృవీకరించిన పెళ్లి పత్రం, వధువు ఆదాయ పత్రం, పెళ్లి ఆహ్వాన పత్రిక, వరుడి పదోతరగతి సర్టిఫికెట్ జత చేయాలి
ప్రశ్న: లబ్ధిదారులకు ఇచ్చే పారితోషికం ఎంత?
జవాబు: పెంచిన దాని ప్రకారం 75,116లు
ప్రశ్న: లబ్ధిదారులకు మీరు ఇచ్చే సూచనలు?
జవాబు: వధువుకు 18, వరుడికి 21 సంవత్సరాలు తప్పనిసరిగా నిండాలి.

–టేకులపల్లి

## తెలుసుకుందామా..

## కార్లు..రేట్లు







### వెటారా బ్రెజా

ధర రూ.7.44 లక్షల నుంచి రూ.9.96 లక్షలు

మోడళ్లు: ఎల్‌డీఐ, ఎల్‌డీఐఓ, వీడీఐ, వీడీఐఓ, జెడ్‌డీఐ, జెడ్‌డీఐ ప్లస్, జెడ్‌డీఐ ప్లస్ డ్యూయల్.

హైవేపై ఎక్స్‌లేటర్ తొక్కకపోయినా 100 కి.మీల స్పీడ్‌తో వెళ్లేందుకు బటన్ ఉంది. బ్రేక్ వేసిన వెంటనే తిరిగి నార్మల్ స్పీడ్‌కు వచ్చేస్తుంది.



### స్విఫ్ట్ డిజైర్

రూ.5.41 లక్షల నుంచి రూ.8.92 లక్షలు

పెట్రోల్ వర్షన్‌లో ఎల్‌ఎక్స్‌ఐ, వీఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ ప్లస్, జెడ్‌ఎక్స్‌ఐ ఏఎంటీ, డీజిల్ వర్షన్‌లో ఎల్‌డీఐ, వీడీఐ, జెడ్‌డీఐ, జెడ్‌డీఐ ప్లస్, వీడీఐ ఏఎంఐ, జెడ్‌డీఐ ఏఎంఐ, జెడ్‌డీఐ ప్లాస్ ఏఎంఐ మోడళ్లు ఉన్నాయి.

### వితారా బ్రెజా, డిజైర్ కొనుగోళ్లు ఎక్కువ..

ప్రస్తుతం మార్కెట్‌లో విటారా బ్రెజా, డిజైర్, వెర్టికా వాహనాలకు డిమాండ్ ఎక్కువ. వివిధ సంస్థల్లో పనిచేసే అధికారులు ఈ వాహనాల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది ఇంకా ప్రజాదరణ పెరిగింది.

– ఆనంద్‌కుమార్, మేనేజర్, వరుణ్ మోటార్స్, కొత్తగూడెం





### స్విఫ్ట్ ఎర్టిగా

రూ.6.65 లక్షల నుంచి రూ.10.79 లక్షలు

డీజిల్ వర్షన్‌లో ఎల్‌డీఐ, ఎల్‌డీఐఓ, వీడీఐ, జెడ్‌డీఐ, జెడ్‌డీఐ ప్లస్, పెట్రోల్ వెర్షన్‌లో ఎల్‌ఎక్స్‌ఐ, ఎల్‌ఎక్స్‌ఐఓ, వీఎక్స్‌ఐ, జెడ్‌ఎక్స్‌ఐ, జెడ్ఎక్స్‌ఐ ప్లస్ మోడళ్లు ఉన్నాయి.



కారు ప్రత్యేకతలను వివరిస్తున్న దృశ్యం

## ఎం–వాలెట్..డాక్యుమెంట్లు సేఫ్

### ‘యాప్’తో వాహన పత్రాలు అరచేతిలో..





**కొత్తగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం ‘ఎం–వాలెట్’ పేరుతో స్మార్ట్ ఫోన్‌లోనే ధ్రువీకరణ పత్రాలు నిక్షిప్తమయ్యేలా సరికొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది. దేశంలోనే తొలిసారి మన రాష్ట్రంలో ‘ఎం–వాలెట్’ యాప్‌ను రవాణాశాఖ ప్రవేశపెట్టింది. ఇప్పటికే అనేకమంది వినియోగిస్తున్నారు కూడా. ఎం–వాలెట్ ఉంటే వాహనదారులకు ఇక చింత లేనట్లే. అధికారులు తనిఖీలు చేస్తే..తమ స్మార్ట్‌ఫోన్‌లో ఉండే ఎం–వాలెట్ ద్వారా ధ్రువీకరణ పత్రాలను చూపించొచ్చు. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ తమ ఫోన్‌లోని ‘ప్లే స్టోర్’ నుంచి ఎం–వాలెట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఇన్‌స్టాల్ చేసుకున్న అనంతరం యాడ్ న్యూ అనే ఆప్షన్‌ను ఎన్నుకున్న తర్వాత ఆర్‌సీ(రిజిస్ట్రేషన్ కాపీ), డ్రైవింగ్ లైసెన్స్‌ల రెండు ఆప్షన్లు కనిపిస్తాయి. సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలి. అటు తరువాత మీ పత్రాలు ఇక వాలెట్‌లో నమోదైనట్లే. భారీ వాహనాల యజమానులు బండ్ల ఫిటెనెస్ సర్టిఫికెట్లను సైతం ఈ వాలెట్‌లో నమోదు చేసుకోవచ్చు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేసినా..ఇక మొబైల్ ఫోన్‌లోని పత్రాలను చూయించి వెళ్లొచ్చు.

## సెకండ్ హ్యాండ్’..అయినా ఓకే..!

**కొత్తగూడెం:** కొత్త కారు మాదిరే..పాతకార్లకు కూడా ఆదరణ ఉంటోంది. లక్షలాది రూపాయలను వెచ్చించి..కొత్తది కొనడం కంటే..అందులో సగం, అంతకు తక్కువ ధరకు ఇంటిల్లిపాది మెచ్చే కార్లు సెకండ్ హ్యాండ్ రూపంలో దొరుకుతున్నాయనే ప్రచారముంది. కొత్త కారుకు కనీసం రూ.7 లక్షలు, హై ఎండ్ లగ్జరీ కార్లు కావాలంటే రూ.15 లక్షల నుంచి పైకి పెట్టాల్సిందే. మధ్యతరగతి వర్గాలు ఇంత వ్యయాన్ని భరించాలంటే తీరని భారమే. శుభ కార్యాలకు, టూరిస్టు ప్రాంతాలకు వెళ్లి రావాలంటే మధ్యతరగతి వర్గాల వారు సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంల వైపు దృష్టి సారిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ వంటి ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. కార్లపై ఆసక్తి గల వారు తమ కార్లను అమ్మడం, మళ్లీ వెంటనే కొత్త మోడళ్లను కొనుగోలు చేస్తుండటంతో మంచి కండీషన్ గల కార్లు అందుబాటులో ఉంటున్నాయి. వీటిలో అధికారులు, డాక్టర్లు వినియోగించి అమ్మే సెకండ్‌హ్యాండ్ వాహనాలకు భారీ డిమాండ్ ఉంటోంది. రూ. లక్ష నుంచి రూ.4 లక్షలు వెచ్చిస్తే.. సెకండ్ హ్యాండ్ కారు వస్తోంది. సుమారు 25 నుంచి 30 శాతం వరకు వాహన కొనుగోలు దారుడు భరిస్తే, ఇతరత్రా మొత్తం కంపెనీలే ఫైనాన్స్ చేస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, మధ్యతరగతి వర్గాలు ఇలాంటి కార్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి.




## లక్కీ..ఫ్యాన్సీ



**కొత్తగూడెం:** వాహన యజమానులకు లక్కీ, ఫ్యాన్సీ నంబర్లపై ఆసక్తి ఉంటుంది. కొందరైతే..వీటి కోసం అదనంగా డబ్బు వెచ్చించి..కావాల్సిన నంబర్లను సొంతం చేసుకుంటారు. కొన్ని నంబర్లకు వేలం వేసి మరీ అందజేస్తారు. ఫ్యాన్సీ నంబర్ల ద్వారా భారీ ఆదాయం రవాణాశాఖకు చేకూరుతోంది కూడా. ఫ్యాన్సీ నంబర్ల ద్వారా నెలకు సుమారు రూ.2 లక్షల వరకు అదనపు ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. 9999 వంటి నంబర్లు వచ్చినప్పుడు ఈ ఆదాయం రెట్టింపు అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌టీఓ పరిధిలో 9999 నెంబర్‌కు ఓ వాహన యజమాని రూ.2 లక్షలు చెల్లించి వేలంలో పొందారు.

### ఫ్యాన్సీ నంబర్లు ఇలా..

**మొదటి శ్రేణి:** 1, 9, 999, 9999
రూ.50వేలు డీడీతో రిజర్వ్ చేసుకోవాలి.

**రెండో శ్రేణి:** 99, 333, 555, 666, 777, 888, 2222, 3333, 4444, 5555, 6666, 7777, 8888
వీటి కోసం రూ.30 వేలు చెల్లించి రిజర్వ్ చేసుకోవాలి.

**మూడో శ్రేణి:** 123, 222, 369, 444, 657, 786, 1111, 3366, 3456, 4455
రూ.20వేలు చెల్లించి రిజర్వ్ చేసుకోవాలి.





## ‘గూడెం’..కార్లకు ప్రత్యేకం

**కొత్తగూడెం:** కారు కొనడం ముఖ్యం కాదు..అది అందరిలో ప్రత్యేకంగా కనపడాలని..మంచిగా డెకరేషన్ చేయిస్తుంటారు వినియోగదారులు. ఇందుకోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడటం లేదు. కొత్త కార్లు కొన్న తర్వాత దాని బయట, లోపల డెకరేషన్‌కు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. కార్ల కొనుగోళ్లు పెరిగేకొద్దీ డెకార్స్ షాపులు అంతగానే వెలుస్తున్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలం వంటి ప్రధాన ప్రాంతాల వరకు ఈ కార్ల డెకర్స్ దుకాణాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. రూ.5 లక్షల నుంచి రూ.35 లక్షల పెట్టుబడితో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కొత్తగూడెంలో రూ.35 లక్షల పెట్టుబడితో కార్ డెకార్స్‌తో పాటు వాటర్ క్లీనింగ్‌ను సైతం ఒకే చోట ఏర్పాటు చేశారు. కొత్తకార్లతోపాటు సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేసిన వారు సైతం తమ కార్లను అందంగా తీర్చిదిద్దుకోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. రూ.20 వేల నుంచి రూ.2 లక్షల వరకు డెకరేషన్‌కు కేటాయిస్తున్నారు. ప్రధానంగా కార్లలో సౌండ్ సిస్టం, రివర్స్ సీసీ కెమెరా, హారన్లు, సీటు కవర్లు, బంపర్లు, అలాయ్ వీల్స్, సన్ కంట్రోల్ ఫిల్మ్, ఫుల్‌మ్యాట్ వంటి సామగ్రిని అమరుస్తారు. వీటిలో కేవలం సౌండ్ సిస్టంకే రూ.2వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది. పోమ్ వాష్‌కు రూ.300, షాంపూవాష్‌కు రూ.250ల చొప్పున చార్జ్ చేస్తున్నారు.





### జిల్లా అయ్యాక వ్యాపారం పెరిగింది..

కొత్తగూడెం జిల్లా అయ్యాక మా దగ్గర వ్యాపారం పెరిగింది. అధిక పెట్టుబడితో కార్ల వినియోగదారులకు కావాల్సిన యాక్సరీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఆన్‌లైన్ వ్యాపారంతో కొంతమేర నష్టం జరుగుతోంది. నాణ్యతకు వినియోగదారులు ప్రాధాన్యమిస్తే మా వద్ద గ్యారెంటీ సైతం దొరుకుతుంది.

– తహసిన్ అలీ, కారు డెకర్స్ వ్యాపారి, కొత్తగూడెం

## సూపర్..డెకార్స్

### పారిశ్రామిక ప్రాంతంలో జోరుగా వ్యాపారం

**పాల్వంచ:** పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో ఉద్యోగుల శాతం ఎక్కువే. పట్టణంలో కార్ల వినియోగం పెరగడంతో..వీటి డెకరేషన్‌కు ప్రాధాన్యం ఏర్పడింది. సుమారు వెయ్యి వరకు వివిధ రకాల కార్లు, ఇన్నోవాలు, బొలేరో, సుమో తదితర వాహనాలు ఉండడంతో..వీటి రిపేర్లు, అందంగా అలంకరించడం కోసం దుకాణాలు వెలిశాయి. కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం, మణుగూరు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి తదితర పట్టణాలు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కార్లకు మరమ్మతులకు ఇక్కడికి వస్తుంటారు. కార్ డెకార్స్, టింకరింగ్, పెయింటింగ్, మెకానికల్, ఎలక్ట్రీకల్, గ్లాస్ వర్క్, డోర్ వర్క్, సీట్ వర్క్, వాటర్ సర్వీసింగ్, స్పేర్‌పార్ట్స్, డీవీడీ ప్లేయర్స్, ఫుల్ మ్యాట్, స్టీరింగ్, సీట్ కవర్స్ తదితర పనులు ఇక్కడ చకచకా సాగుతుంటాయి. 500 మంది వరకు ఈ పనుల్లో ఉపాధి పొందుతున్నారు. డెకార్స్, మెకానిక్ షెడ్లు విస్తరిస్తున్నాయి. ఇక్కడ డెకార్స్ 6, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు 6, టింకరింగ్ షాపులు 6, స్ప్రే పెయింటింగ్ సెంటర్లు 10, మెకానిక్ షాపులు 10, డోర్ రిపేరింగ్ షాపులు 4, ఎలక్ట్రికల్ షాపులు 4 ఉన్నాయి. స్కిల్డ్ వర్కర్లు మస్తుమంది ఉన్నారు.



### వ్యాపారానికి పాల్వంచ అనుకూలం..



కార్ల డెకరేషన్‌కు పాల్వంచ అనువైన పట్టణం. ఖమ్మం తర్వాత ఇక్కడికే మరమ్మతుల కోసం, స్పేర్ పార్ట్స్ కోసం కార్ల యజమానులు వస్తుంటారు. వ్యాపారం కూడా బాగుంటుంది. ముఖ్యంగా స్కిల్డ్ వర్కర్లు ఇక్కడ అనేక మంది దొరుకుతారు.

–బాబు జానీ, హాట్ ట్రాక్ డెకార్స్ యజమాని

## షి‘కారు’కు సై..

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెరిగిన అమ్మకాలు

**కొత్తగూడెం:** గతంలో ఉన్నత వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉన్న కార్లు ప్రస్తుతం మధ్యతరగతి వారికి కూడా వినియోగంలోకి వస్తున్నాయి. మారిన కాలానికనుగుణంగా..కార్ల వినియోగంపై మోజు పెరగడం, పలు కంపెనీలు ఫైనాన్స్‌లను అందజేస్తుండడంతో వీటి వినియోగం పెరిగి..మధ్యతరగతి వారికి తీరని కోరికగా ఉన్న షి‘కారు’ కోరిక నెరవేరుతోంది. గత కొద్ది సంవత్సరాలుగా కార్ల అమ్మకాలు, వాటి రిజిస్ట్రేషన్లు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయని రవాణాశాఖ అధికారులు తెలుపుతున్నారు. అధికారుల లెక్కల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్లపై ప్రస్తుతం 41రకాల వాహనాల విభాగాల్లో 88,609 వాహనాలు పరుగెడుతున్నాయి. మోటారు కార్లు 5,699 ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 3,39,181 వాహనాలు ఉండగా వాటిలో 16,807 కార్లు ఉన్నాయి. గతంలో జిల్లాలో అరకొర కార్ల రిజిస్ట్రేషన్లు చోటు చేసుకునేవి. ప్రస్తుతం వీటి సంఖ్య పెరుగుతోందని అధికారులు ప్రకటించారు. కొత్తగూడెం రవాణాశాఖ పరిధిలో నెలకు 50 నుంచి 60 కార్ల రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, భద్రాచలం కార్యాలయ పరిధిలో 30 వరకు జరుగుతున్నట్లు అంచనా.

### ఆటోనగర్ మంజూరు చేయాలి..



పాల్వంచలో డెకార్స్, వాటర్ సర్వీసింగ్ సెంటర్లు, టింకరింగ్ షాపులు, స్ప్రే పెయింటింగ్ సెంటర్లు, మెకానికల్ షాపులు, డోర్ రిపేరింగ్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు అనేకం ఉన్నాయి. దీని వల్ల కారుకు కావాల్సిన అన్ని పనిముట్లు ఇక్కడ ఉంటాయి.

– శ్రీనివాస్, లక్ష్మీ స్ప్రే పెయింటింగ్ వర్క్, యజమాని



కార్లకు డెకరేషన్ చేసే పలు రకాల వస్తువులు